



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 9 • పేజీలు : 12 • మంగళవారం 8 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## ఎపిలో పరిణామాలను మోదీకి వివరించా





- ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ - రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు
- పోలవరం మొదట విడత నిధులు,స్టీల్ ప్లాంట్‌పై చర్చలు - నేడు పలువురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ - ఆర్థికంగా కేంద్రం ఆపన్న హస్తం అందించండి - భరోసా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు - రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు సమావేశం

**న్యూఢిల్లీ,అక్టోబరు 7 :**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. సాయంత్రం ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు నేరుగా ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధాని మోడీతో ఆయన చర్చలు జరిపారు. దాదాపు గంటసేపు జరిగిన చర్చల తర్వాత చంద్రబాబు ఇతర కేంద్రమంత్రుల్ని కలిసేందుకు బయలుదేరి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి చంద్రబాబు తిరుమల లడ్డూను అందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పెండింగ్ సమస్యలుగా

మిగతా 7లో



## అన్ని రంగాల్లో అండగా ఉంటాం..

- ◆ మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ ఉంటుంది..
- ◆ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుకు ప్రధాని హామీ
- ◆ మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభం
- ◆ మోదీ,మొహమ్మద్ ముయిజ్జు మధ్య ద్వైపాక్షిక చర్చలు
- ◆ పొరుగు దేశంగా మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం..
- ◆ ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 :** మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ ,మాల్దీవులఅధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా

మిగతా 7లో

## 6వ రోజు



శ్రీ మహాలక్ష్మీ దేవిగా అమ్మవారు



7లో

## ఫలితాలపై ఉత్కంఠ..

కశ్మీర్,హర్యానాలో నేడు ఓట్ల లెక్కింపు

## ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కే పట్టం

- కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం



**చెన్నై,అక్టోబరు 7 :** హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొన్న నేప థ్యంలో గెలుపెవరిదో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం తేల్చిచెప్పారు. కాంగ్రెస్ చిరకాల విధానాలను ప్రజామోదం కనిపిస్తోందన్నారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు

మిగతా 7లో

## తప్పిన మరో రైలు ప్రమాదం..



**రాజస్థాన్,అక్టోబరు 7 :** రాజస్థాన్‌లో మరో రైలు ప్రమాదం తప్పింది. రాష్ట్రంలోని బికనేర్ అర్బన్ ప్రాంతంలో చౌకుంతి ఓవర్‌బ్రిడ్జి కింద నున్న రైల్వే ట్రాక్‌పై ఫిష్ ప్లేట్లు తొలగించి ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులకు అక్కడే ఉన్న అధికారులకు సమాచారం చేరవేశారు. దాంతో అధికారులు సకాలంలో రైల్వే ట్రాక్ దగ్గరికి చేరుకున్నారు. అప్పటికిప్పుడు ఫిష్ ప్లేట్లను గట్టిగా బిగించి

మిగతా 7లో

## చెన్నై ఎయిర్ షో మరణాలు..

- ఉక్కపోత కారణంగానే మరణించినట్లు డిఎంకె వివరణ



**చెన్నై,అక్టోబరు 7 :** తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్ షోలో చోటు చేసుకున్న విషాదంలో ఐదుగురు మృతి చెందారు. దాంతో డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిస లాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 7లో

## రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి



- వరదనష్టం పనులకు రూ.11,713.49 కోట్లు ఇవ్వండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి...
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు రేవంత్ వినతి

**న్యూఢిల్లీ,అక్టోబరు 7 :** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు, పెండింగ్ నిధులకు సంబంధించిన విషయాలపై డిస్కస్ చేసేందుకు వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇందులో భాగంగానే కేంద్ర పట్టణాభివృద్ధి

మిగతా 7లో



## కౌలు రైతులను ఆదుకుంటాం

- ◆ ఆమోదయోగ్యమైన కౌలుచట్టం అమలుకు సిద్ధంగా ప్రభుత్వం
- ◆ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

**గుంటూరు,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** గుంటూరు కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

మిగతా 7లో

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత



7లో

- ప్రజలంతా ప్లాస్టిక్‌ని నిర్మూలించాలి - అది ఇంటి నుంచే ప్రారంభం కావాలి - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## ఇచ్చిన ప్రతి హామీ అమలు



- ◆ పాదయాత్ర హామీలు అన్నీ అమలు చేస్తాం..
- ◆ మంత్రి నారా లోకేష్ స్పష్టం

**అమరావతి,అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక):** యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని

మిగతా 7లో

## పుంగనూరు ఘటన..

- ◆ జగన్ పుంగనూరు పర్యటన రద్దు..
- ◆ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం..
- ◆ నిందితులను అరెస్ట్ చేయడంతో పర్యటనను రద్దు చేసుకున్న జగన్



**అమరావతి, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పుంగనూరు పర్యటన రద్దు చేసుకున్నట్టు

మిగతా 7లో

## తుదిదశకు 'మావో' తీవ్రవాదం..



- ◆ ఛత్తీస్‌గఢ్ విజయం అనేది అందరికీ ప్రేరణ..
- ◆ తీవ్రవాదం అంతానికి అన్ని రాష్ట్రాలు కలిసి పనిచేద్దాం
- ◆ ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- ◆ గిరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే మా లక్ష్యం
- ◆ మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా

**న్యూఢిల్లీ,అక్టోబర్ 7 :** మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు దిల్లీలోని

మిగతా 7లో



## దడ పుట్టిస్తున్న ధరలు

- ◆ సామాన్య జనాలకు కూరగాయల ధరలు షాక్
- ◆ తెలుగు రాష్ట్రాల్లో ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు
- ◆ కొండెక్కి కూర్చున్న ఉల్లి,టమాటా ధరలు

**అమరావతి, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక):** సామాన్య జనాలకు కూరగాయల ధరలు షాకిస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇందులో

మిగతా 7లో

## ఎపిలో మద్యం టెండర్లకు స్పందన కరువు

- ◆ అధికార పార్టీకి చెందిన వ్యాపారులు రింగ్‌గా ఏర్పడ్డారన్న ఆరోపణలు..
- ◆ అనుకున్న విధంగా స్పందన రాకపోతే గడువు పొడిగించే అవకాశం
- ◆ చివరి తేదీ సమీపిస్తున్నా గాని పెద్దగా కనిపించని స్పందన..
- ◆ ఎవరైనా అడ్డుకున్నట్లుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటాం : ప్రభుత్వం



**అమరావతి,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీ తీసుకు వచ్చింది. అయితే టెండర్లకు పిలుపునిచ్చినా పెద్దగా స్పందన రావడం లేదు. అధికార పార్టీకి చెందిన వారు రింగ్‌గా ఏర్పడ్డారన్న ప్రచారం సాగుతోంది. వైఎస్ జగన్

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# చైనాతో?

చైనా 1962లో ఏ వ్యూహం అమలుచేసిందో,ఇప్పుడూ అదే వ్యూహం పన్నుతోంది.శాంతి స్థాపనకు మేము సిద్ధం అని చెబుతూనే , సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నాం, అని, మాట్లాడుతూ, తన పని తాను చేసుకుపోతూనే ఉంది. భారత్ సరిహద్దుల్లో సైన్యాన్ని అవసరానికి మించి, మోహరిస్తోంది. భారతదేశం విషయంలో గతానికి-ఇప్పటికీ ఉన్న తేడా ఏంటంటే, ఇప్పుడు చైనాకు దీటుగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నాం. ఒక్కటి మాత్రం నిజం, చైనాను ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదు. ఏ సమయంలోనైనా యుద్ధం వస్తుందనే భావించి, మనం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. చైనా ప్రపంచానికి తన సత్తా చూపించాలనే బలమైన కసితో ఉంది. భారత్ భూభాగాన్ని ఆక్రమించాలనే కాంక్షతో ఉంది. ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాన్ని తమ దేశంలో కలుపుకోడానికే సిద్ధమవుతోంది. శాంతి చర్చలు తూతూ మంత్రంగానే భావించాలి. మన వాణిజ్య సామ్రాజ్యాన్ని చాలా వరకూ చైనా ఆక్రమించుకొనే పరిస్థితులు మనమే కల్పించాం. మన ఏమరపాటును, అవసరాలను, బలహీనతలను చైనా బాగా వాడుకుంది. బాగా బలపడింది. ఇప్పుడు మనకంటే అన్ని రకాలుగా ఎన్నో రేట్లు బలమైన దేశంగా అవతరించింది.ఆచరణలో, చైనాతో ఢీకొట్టడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. యుద్ధం అనివార్యమైతే, అగ్రరాజ్యమైన అమెరికాతో పాటు, మరికొన్ని దేశాలు మనతో తప్పకుండా నిలుస్తాయి. మనకు అవసరం-అమెరికాకు అవకాశం. ఆర్ధికపరమైన ప్రయోజనాలు పొందడం కోసమే అమెరికా మనతో సంబంధాలు పెట్టుకుంటోంది. మన దేశాధినేతలు అక్కడికి వెళ్లినా, ఆ దేశ అధినేతలు ఇక్కడికి వచ్చినా మార్కెటింగ్ గా మలచుకుంటున్నారు. భారత్ ను మార్కెట్ ప్లేస్ గానే భావిస్తున్నారు. ఇప్పుడు జరుగుతుంది కూడా అదే. భారతదేశంతో చైనా కూడా అదే చేసింది.అమెరికా, రష్యా కూడా అవే చేస్తున్నాయి. ఈపాటికే, మన దేశాన్ని మనం ఇంకా బలంగా నిర్మించుకొని ఉండాల్సి వుంది. ఉదాసీనత, భారతీయత మనల్ని బలహీన పరచింది. లడాఖ్ వద్ద చర్చలు ఇంకా అసంపూర్ణంగానే ఉన్నాయి. ప్రస్తుతం, అరుణాచల్ ప్రదేశ్ పైనే చైనా ఎక్కువ దృష్టి సారించింది. మెక్ మోహన్ రేఖను చైనా అస్సలు గుర్తించడం లేదు. అరుణాచల్ లోని 65,000 చదరపు కిలోమీటర్ల భూభాగం ఎలాగైనా ఆక్రమించాలి.చైనా ప్రస్తుత లక్ష్యం అదే.ఈ ప్రాంతాన్ని దక్షిణ టిబెట్ గా చెప్పుకుంటోంది.తూర్పు లడాఖ్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతం కంటే, అరుణాచల్ భూభాగాల్లోకి రావడం చైనాకు కొంత సులువు. ఇక్కడ ఘర్షణ సృష్టించి, భారత్ సైన్యాన్ని ఇటువైపు ఆకర్షించాలనే వ్యూహం కూడా పన్నుతోంది. సరిహద్దుల్లో, కొంతకాలం నుంచి రగులుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, భారత్ పెద్దఎత్తున సైన్యాన్ని మోహరించాల్సి వచ్చింది. యుద్ధానికి సిద్ధమయ్యే దిశగా ఆయుధాలను కూడా కొనుగోలు చేస్తోంది. భారతదేశానికి ఆర్ధికంగా ఇది ఎంతో భారమైన పరిణామం. చైనా బాగా సంపన్నవంతమైన దేశం కాబట్టి, ఈ బడ్జెట్లు పెద్ద లెక్కలేదు. కరోనా దుష్ప్రభావం మన ఆర్ధిక వ్యవస్థపైన బాగా పడింది. ఈ పరిణామాలన్నింటినీ అదనుచూసుకొని, భారతపై దెబ్బకొట్టాలని చైనా ప్రయత్నం చేస్తోంది. చైనాతో ఉండే శత్రుత్వంతో, భారత్ ను అమెరికా చైనాకు వ్యతిరేకంగా రెచ్చగొడుతోంది. అమెరికా లెక్కలు అమెరికాకు ఉన్నాయి. అమెరికాను కూడా భారత్ పూర్తిగా నమ్మకూడదు.ఈ దేశాలు వాడుకొని, వది లేసే రకాలు. భారతదేశం ధర్మభూమి,కర్మభూమి. మన కుండే విశాలస్వభావం మిగిలిన దేశాలకు కూడా ఉంటాయనుకోవడం పరమ అమాయకత్వం.కాలాన్ని బట్టి, యుద్ధ తంత్రం, రాజనీతి మార్చు కోవాలి. ఇప్పటి వరకూ జరిగిన చర్చలకు తగ్గట్టుగా చైనా మాట నిలబెట్టుకోవడం లేదు. లడాఖ్ ప్రాంతంలో సైన్యాన్ని ఉపసంహరించుకోవడానికి బదులుగా, మరింత మోహరిస్తోంది.కీలకమైన ఫింగర్-5 ప్రాంతం నుండి వెనక్కి మళ్లడానికి చైనా సైన్యం మానసికంగా ఏమాత్రం సిద్ధంగా లేదు. యుద్ధానికి కూడా సిద్ధంగా ఉండండని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆ మధ్య వాయుసేనకు ఆదే శాలు కూడా ఇచ్చారు.మన విదేశాంగ, వాణిజ్య విధానాలలో ఇంకా ఎన్నో మార్పులు రావాలి.ఎక్కడో దూరంగా ఉండే అమెరికా కంటే, సరిహద్దు దేశమైన చైనాతో సత్ సంబంధాలు కొనసాగించుకోవడమే వివేకమైన విధానం.మేక్ ఇన్ ఇండియాను మరింతగా ఆచరణలో పెట్టాలి.ఇప్పటి వరకూ చైనా, అమెరికా మనల్ని బాగా వాడుకున్నాయి. ఇక నుండి ఈ దేశాలను మనం బాగా వాడుకోవాలి. వారు నేర్చిన విద్య వారికే నేర్పాలి. మన బలం పెరగనంత కాలం, అగ్ర రాజ్యాలతో ఈ ఇబ్బందులు తప్పవు. యుద్ధం రాకుండా చూసుకోవడమే ప్రస్తుతం మన ముందు ఉన్న చర్య. మనం పెరిగే దిశగా సాగడమే తక్షణ కర్తవ్యం

# పిలుపులతో బంధాలు అనుబంధాలు

అమ్మా అనే పిలుపులో అనురాగం ఉంది నాన్న అనే పిలుపులో నమ్మకం ఉంది. తాత అనే పిలుపులో తన్మయత్వం ఉంది. అమ్మమ్మ అనే పిలుపులో అభిమానం ఉంది.నానమ్మ అనే పిలుపులో నవ్వు ముఖం ఉంది. అత్త అనే పిలుపులో ఆదరణ ఉంది.మామ అనే పిలుపులో మమకారం ఉంది బాబాయ్ అనే పిలుపులో బంధుత్వం ఉందిచిన్నమ్మ అనే పిలుపులో చనువు ఉంది.అన్నా అనే పిలుపులో అభయం ఉంది. చెల్లి అనే పిలుపులో చేయూత ఉందితమ్ముడు అనే పిలుపులో తీయదనం ఉంది.అక్క అనే పిలుపులో ఆప్యాయత ఉంది. బావా అనే పిలుపులో భాంధవ్యం ఉందివదినా అనే పిలుపులో ఓర్పు ఉంది. గురువు గారు పిలుపులో గౌరవం ఉందినేడు ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ కల్చర్ పెరిగింది. హైటెక్ యుగంలో పెరిగిన విదేశీ మోజు తరిగిన స్వదేశీ స్వాభిమానంవిదేశీ చదువులు విదే శీ కొలువులు రాజ్యమేలుతున్న రోజుల్లో భౌతికవ్యామోహమే తప్ప భందుత్వతత్వం అంతరించింది ఒకే తల్లికి పుట్టిన పిల్లలు పలకరింపులకు దూరమై బంధుత్వాలు తెలియక ఘర్షణలు పడ్డ సంఘటనలు కోకొల్లలు మనం కట్టే బట్ట చదివే చదువుతినే తిండిలో అన్ని పరాయి పోకడలను అనుసరిస్తున్నాంకనీస పిలుపులో నైనా వరు సలకు విలువనిద్దాం ఆత్మీయత అనురాగంతో పిలుచుకుందాం బంధాలను బాంధవ్యాలను నిలబెట్టుకుందాం కుటుంబ వ్యవస్థను పునరుదరిద్దాం. సామాజిక సమతా సమరసతకుజి నూతన బాట వేద్దాంమమత మానవీయతపూతోటలో ప్రేమ కరుణ ఆప్యాయత అనురాగాలు వికసింప చేద్దాం.

నేదునూరి కనకయ్య

## పౌర హక్కుల కోసం పరితపించిన మేధావి

# బాలగోపాల్..



పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్య తరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. . మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాళిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకుడిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యారు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్ని రకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకు డాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడారు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగు లోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్‌సి లో అభిప్రాయ భేదాల తరువాత, అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులతో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్యహింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతో మంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి. మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శించడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది. రాడికల్ విప్లవం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే వారి మానవ హక్కుల ఉల్లంఘనను ఆయన తెలుగు వ్యాసం 'చీకటి కోణాలు' లో ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మానవ హక్కుల ఫోరం ఏర్పడిన తరువాత, అతను తన కార్యకలాపాలను విస్తరించాడు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సాలో తీవ్రమైన సామాజిక గందరగోళానికి గురైన ప్రాంతాలను సందర్శించాడు. ఒరిస్సాలో అతని నిజనిర్ధారణ బృందాలు రాయగడ జిల్లాను సందర్శించాయి. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల పనితీరులో ఉన్న వంచనను ఆయన విశ్లేషించాడు, బహిర్గతం చేశాడు. బాల గోపాల్ దాదాపు ఒక దశాబ్దం క్రితం న్యాయశాస్త్రం అభ్యసించడం ప్రారంభించాడు. పోలీసులు హత్యలను ఎదుర్కోవటానికి సంబంధించిన డజన్ల కొద్దీ కేసులను వాదించాడు. ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపైన హత్యానేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించి విజయం సాధించాడు. ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదు. అరణ్యాల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆయన తప్పని సరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవాడు. అందుకే మన భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అపారం.ఆయన అక్టోబర్ 8, 2009 రాత్రి హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో గుండెపోటుతో మరణించాడు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# నాటి సినిమా హాలుల కబుర్లు




అప్పట్లో టికెట్లు ధర నేల 25, బెంచి 40, కుర్చీ 75 పైసలు. థియేటర్ల ప్రత్యేకత ఏమంటే టికెట్లు ఇస్తూనే వుంటారు. నేల ఫుల్‌గా నిండి ఒకరి భుజాల మీద ఇంకొకరు కూచున్నా బుకింగ్ ఆగదు. లోపల భీకర యుద్ధాలు జరుగుతున్నా గేట్ కీపర్ చలించడు. బెంచ్ క్లాస్‌లో అయితే ఎగస్ట్రా బెంచీలు, బాల్కనీలో ఇనుప కుర్చీలు వేస్తారు. నేలకి ఆ సౌకర్యం లేదు. ఒకరి మీద ఇంకొకరు , ఎవరి మీద ఎవరు కూచున్నారో వాళ్లకు కూడా తెలియదు. కొందరైతే స్క్రీన్ ముందరున్న అరుగు మీద కూచుని కొండల్లా కనిపించే హీరో ముఖాన్ని చూసి జడుసుకునే వాళ్లు. ఆడవాళ్ల నేలక్లాస్‌లైతే కుళాయి నీళ్లలా ధారాపాతంగా బూతులు, కొందరైతే జుత్తు పట్టుకుని ఉండల్లా దొర్లేవాళ్లు. ఫస్ట్ షోకి వచ్చిన ఆడవాళ్లు సెకెండ్ షో వరకూ తిట్టుకునే వాళ్లు.ఈ ఉత్పాతంలో సినిమా స్టార్ట్ అయ్యేది. ఊపిరాడని ఈ స్థితిలో కూడా బీడీలు, సిగరెట్లు ముట్టించి "బుస్"మని పొగ వదిలేవాళ్లు. తాగిన వాళ్లకి, తాగని వాళ్లకి సమానంగా దగ్గొచ్చేది. సినిమా మాంచి రసపట్టులో అంటే ఎన్టీఆర్ కత్తిని ముద్దు పెట్టుకుని ఒంటిచేత్తో తిప్పుతున్నప్పుడు రెండు ఈలలు, ఆయన డూప్ రెండు చేతులతో తిప్పుతున్నప్పుడు పది ఈలలు వినిపిస్తూ వుండగా అందరినీ తొక్కుతూ కొందరు ప్రవేశించేవాళ్లు."ఎవరికయా నిమ్మసోడా" అని ఒకడు, "వేయించిన శనక్కాయలూ" అని ఇంకొకడు, "చక్కిలం, చక్కిలం" ఇలా రాగయుక్తంగా పాడుతూ అడిగిన వాళ్లకి కుయ్యిమని సౌండ్‌తో సోడా, తుప్పు పట్టిన పావుతో శనక్కాయలు కొలిచి ఇచ్చేవారు. ఇంత ఇరుకులో కూడా పద్మనాభం, రాజబాబు వస్తే జనం పకపక నవ్వేవాళ్లు. అంజలిదేవిని చూసి ఏడ్చేవాళ్లు.ఇక బెంచిల్లోకి వెళ్దాం. థియేటర్ పుట్టినపుడు కొన్ని వేల నల్లులు బెంచిల్లోకి వలస వచ్చాయి. ప్రేక్షకుల రాక కోసం ఎదురు చూస్తూ, వచ్చిన వెంటనే కుటుంబ సమేతంగా దాడి చేస్తాయి. మొదటిసారి కుట్టినపుడు ఉలిక్కి పడతాం. రెండోసారి పడతాం. తర్వాత అలవాటు పడతాం. ఆ దురదకు తట్టుకోలేక కొందరు లేచి నిలబడి గీరుకుంటారు. వెనుక ఉన్న వాళ్లు కూచోమని అరుస్తూ వుంటారు.కొందరు సీనియర్ ప్రేక్షకులు ఉంటారు. వాళ్లకి నల్లులతో అనుభవంతో పాటు శాశ్వత శత్రుత్వం వుంటుంది. అందుకని అగ్గిపుల్ల గీచి బెంచి సందుల్లో తిప్పుతారు. దీంతో ప్రయోజనం ఏమంటే కొన్ని నల్లులు వీరమరణం పొందుతాయి. అయితే కసి, పగ, ప్రతీకారంతో మిగిలినవన్నీ కుట్టడం ప్రారంభిస్తాయి. ఈ కుట్లకి ప్రేక్షకులు బెంచీల మీద ఎగిరెగిరి పడుతూ వుంటారు. ఈ క్లాస్‌లో కూడా పొగ ఉచితం. బీడీల కంపు తక్కువ, సిగరెట్ల కంపు ఎక్కువ.బాల్కనీలో కుర్చీలు ఉంటాయి. వాటి చర్మం చిరిగిపోయి లోపలున్న కొబ్బరి పీచు, దూది పొట్టపేగుల్లా కనిపిస్తూ వుంటాయి. కుర్చీల్లో పెద్దగా నల్లులుండవు. కానీ మేకులుంటాయి. అవి మన బట్టల మీద ఇష్టం పెంచుకుంటూ అజాగ్రత్తగా లేస్తే పర్‌మని సౌండ్. బాల్కనీలో ప్రొజక్టర్ రూమ్ కూడా వుంటుంది. సోడాలు, శనక్కాయల ట్రాఫిక్ పెరిగినప్పుడు వాళ్ల తలకాయలు స్క్రీన్ మీద కనిపిస్తూ వుంటాయి.అన్ని క్లాస్‌ల్లోనూ ఫ్యాన్లు వుంటాయి. అయితే ఫ్యాన్ కింద సీటు సంపాయించడం చాలా కష్టం. సంపాయించినా అది సవ్యంగా తిరిగే ఫ్యాన్ అయి వుండడం మరీ కష్టం. ఎందుకంటే చాలా ఫ్యాన్లు పూనకం వచ్చినట్టు గీక్ గీక్ అని అరుస్తూ వుంటాయి. అవి ఊడి మీద పడకపోవడం మన అదృష్టం.ఇక్కడితో మన కష్టాలు ఆగవు. కరెంట్ వాళ్ల దయ ఉండాలి. పవర్‌కట్. జనమంతా పిచ్చెక్కినట్టు ఈలలేస్తారు. జనరేటర్లు లేని కాలం కాబట్టి కరెంట్ కోసం ఎదురు చూడాల్సిందే. రాకపోతే పాస్‌లు ఇచ్చి పంపుతారు. మరుసటి రోజు వచ్చి చూడాలి.రిలీజైన ఏడాదికి ఆంధ్రదేశమంతా ఆడిన తర్వాత మాకు వచ్చేది. పాత ప్రింట్లు కావడంతో సినిమా అంతా గీతలు గీతలు వచ్చి కట్ అయ్యేది. ఇన్ని విపత్కర పరిస్థితుల మధ్య కూడా సినిమాని ఎంజాయ్ చేసేవాళ్లం.ఇపుడు ఇన్ని సౌకర్యాల మధ్య సినిమా చూస్తున్నా ఆ ఉత్సాహం, ఆనందం రావడం లేదు. అమాయకత్వంలోని రహస్యం అదేనేమో!

సేనాధిపత్యం రమేష్

# మనసున్న మంచి నటుడు..ప్రభాకర్ రెడ్డి

సినిమాలలో ఆయనో గొప్ప విలన్...కానీ నిజ జీవితంలో ఆయనో దయామయుడు...క్యారెక్టర్ ఆర్టిస్టుగా, రచయితగా, దర్శక నిర్మాతగా ఆయనకో ప్రత్యేకత ఉంది...వైద్యుడైనప్పటికీ, నటుడిగా ఎదిగిన మహనీయుడు...ఆయనే ప్రభాకర్ రెడ్డి...ప్రభాకర్ రెడ్డి సినిమాల్లో విలన్ వేషాలు వేసినప్పటికీ నిజ జీవితంలో మాత్రం ఆయననో హీరోగా ఆయన ద్వారా సహాయం పొందిన వారు చెబుతూ ఉంటారు. ప్రభాకర్ రెడ్డి పూర్తి పేరు మందాడి ప్రభాకర్ రెడ్డి. ప్రభాకర్‌రెడ్డి పేరు చెప్పగానే ఒక చెడ్డ విలన్ భయపెడతాడు. ఓ మంచి క్యారెక్టర్ ఆర్టిస్టు కళ్ళముందు కదలాడుతాడు. అంతేకాదు చక్కని కుటుంబ కథాచిత్రాల కథా రచయితగా, రాజకీయ వ్యంగ్య చిత్రాల రచయితగా, అభిరుచి గల దర్శక నిర్మాతగా కానవస్తాడు. ప్రభాకర్ రెడ్డి స్వస్థలం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి. ఆయన 1935 అక్టోబర్ 8న జన్మించారు. ఎంబీబీఎస్ చదివిన ఆయన డాక్టర్ కావాల్సి యాక్టరయ్యారు. 1961లో 'చివరకు మిగిలేది' సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి ప్రవేశించిన ఆయన సుమారు 472కి పైగా సినిమాల్లో నటించారు. ఎక్కువ సినిమాల్లో విలన్‌గా నటించడంతో నిజ జీవితం లోనూ ఆయన్ని అలాగే చూసేవారు. జయప్రద మూవీస్ పేరుతో కొన్ని సినిమాలు నిర్మించిన ఆయన కొన్ని సినిమాలకు కథలు కూడా సమకూర్చారు.చిన్నతనం నుంచే ఆయనకు రాజకీయాల మీద, రంగస్థల నటన మీద, బుర్రకథలు చెప్పడం మీద ఆసక్తి ఏర్పడింది. వీటితో పాటు చదువును కూడా ఆయన ఎన్నడూ అశ్రద్ధ చేయలేదు. చదువుకుంటూనే నాటకాలు కూడా రాసేవారు. బుర్రకథ చెప్పేవారు 'హావభావాలతో అల రిస్తూ కథానుగుణంగా మాటల్లో, భావ వ్యక్తీకరణలో నవరసాలు పలికించాలి. ఇది ఒంట బట్టించుకున్న కారణంగా స్కూలు, కాలేజీ తదితర చోట్ల రంగస్థల నటుడుగా కూడా చక్కని గుర్తింపు పొందారాయన. గుమ్మలూరి శాస్త్రి దర్శకత్వంలో సెల్యూకస్‌గా చాణక్య చంద్రగుప్త నాటకంలో రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన నాటక ప్రదర్శనలో పలు ప్రశంసలు పొందారు. అనంతరం ఆయన ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. హౌస్ సర్జన్ చేస్తుండగా 'చివరకు మిగిలేది' చిత్రంలో అవకాశం వచ్చింది. 1960లో విడుదలైన ఆ చిత్రం ప్రేక్షక నీరాజనాలందుకుంది. ఆ చిత్రం అయ్యాక కొంత కాలం డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసి, అవకాశాలు పెరగడంతో మద్రాసు చేరుకున్నారు. ఈ క్రమంలో భీష్మ చిత్రంలో శాంతనుడు పాత్రని, పాండవ వనవాసంలో కర్ణుడు పాత్రను పోషించాక నటన మీద ఉన్న ఆసక్తితో చిత్రరంగంలోనే నిలదొక్కుకోవాలని నిర్ణయించుకున్నారు. పౌరాణిక చిత్రాలైన నర్తనశాలలో కర్ణుడుగా, శ్రీరామ పట్టాభిషేకంలో దశరథుడుగా, శ్రీకృష్ణావతారంలో బలరాముడుగా, శ్రీకృష్ణార్జున యుద్ధంలో శివుడిగా, శ్రీ దత్త దర్శనంలో అత్రిమహామునిగా నటించి ప్రశంసలు పొందారు. మహా మంత్రి తిమ్మరుసులో వీరభద్ర గజపతిగా, పల్నాటి యుద్ధంలో కన్నమదాసుగా, విశ్వనాథ నాయకుడులో తిమ్మరుసుగా, ఇంకా అల్లూరి సీతారామరాజు వంటి చారిత్రక చిత్రాలలో ఆ పాత్రలకు వన్నె తెచ్చారు. రణభేరి, మెరుపుదాడి వంటి జానపద చిత్రాలలో నటించారు.అలాగే, పునర్జన్మ, నవరాత్రి, ఉమ్మడి కుటుంబం, బ్రహ్మచారి, ఆత్మీయులు, పెత్తందార్లు, మట్టిలో మాణిక్యం, సంసారం సాగరం, యమగోల, కటకటాల రుద్రయ్య, రంగూన్ రౌడీ , సర్దార్ పాపారాయుడు, బొబ్బిలిపులి, తీర్పు, ఏడంతస్తుల మేడ, ప్రేమాభిషేకం, పండంటి కాపురం, అంతిమ తీర్పు, కల్పన, ప్రతిభావంతుడు వంటి సాంఘిక చిత్రాలలో గుర్తుండిపోయే పాత్రలు పోషించారు. హిమ్మత్, మాంగ్‌భలే సజనా , మేరీసాథీ, హిమ్మత్ ఔర్ మెహనత్, వక్త కా షెహన్ షా మొదలైన హిందీ చిత్రాలలో నటించారు.వీటితో పాటు పచ్చని సంసారం, పండంటి కాపురం, గాంధీ పుట్టిన దేశం, నాకూ స్వాతంత్ర్యం వచ్చింది, కార్తీక దీపం, గృహ ప్రవేశం, కుంకుమ తిలకం, ధర్మాత్ముడు, ధర్మచక్రం, ఖైదీ రాజా, శ్రీరామచంద్రుడు చిత్రాలలో ఉదాత్తమైన పాత్రలు పోషించారు.కొన్ని చిత్రాలలో నటించాక సినిమా కథలు రాయడం, తనే నిర్మాతగా నిర్మించడం, లేదా మరొకరితో కలిసి నిర్మించడం, దర్శకత్వం వహించడం కూడా చేపట్టారు . గాంధీ పుట్టిన దేశం, పండంటి కాపురం, కార్తీక దీపం, గృహప్రవేశం, కుంకుమ తిలకం చిత్రాలకు కథను సమకూర్చి నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ చిత్రాలన్నీ అద్భుత విజయం సాధించడమే కాకుండా మంచి చిత్రాలుగా ప్రశంసలు పొందాయి.కోట శ్రీనివాసరావు టైటిల్ పాత్ర పోషించగా, భానుమతి, గుమ్మడి, విజయచందర్ ప్రభృతులు నటించగా 'మండలాధీశుడు' చిత్రానికి దర్శకత్వం వహించారు. కృష్ణం రాజు, గౌతమి, సత్యనారాయణ, గుమ్మడి, కోట శ్రీనివాసరావు, ప్రభాకరరెడ్డి నటించిన 'ప్రచండ భారతం' చిత్రానికి కూడా దర్శకత్వం వహించారు. కృష్ణ, విజయ నిర్మల, నరేష్, ప్రభాకర్‌రెడ్డి ప్రభృతులు నటించగా, 'గండిపేట రహస్యం' చిత్రానికి కూడా దర్శకత్వం వహించారు. ఉత్తమ చిత్ర కథా రచయితగా గృహ ప్రవేశం (1982), గాంధీ పుట్టిన దేశం (1970) చిత్రాలకు నంది అవార్డులు లభించాయి. చిన్న కోడలు చిత్రానికి ఉత్తమ సహాయ నటుడుగా 1990లో నంది అవార్డు స్వీకరించారు. ఉత్తమ నటుడుగా అంతకుముందు 'యువతరం కదిలింది' చిత్రానికి 1980లో పల్లె పిలిచింది చిత్రానికి 1981లో నంది అవార్డు అందుకున్నారు. 'పండంటి కాపురం' చిత్రానికి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 1972లో అవార్డు లభించింది. ఆయన మొత్తం మీద తన సినీ కెరీర్‌లో 27 సినిమాలకు నిర్మాతగా, 21 చిత్రాలకు కథారచయితగా వ్యవహరించారు. 472కిపైగా చిత్రాలలో నటించారు. మద్రాస్‌లో ఉన్నప్పుడు కూడా ఆయన సినీ కార్మికులను సొంత మనుషుల్లా చూసుకునేవారు. ఎందరికో తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చేవారు. పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చాక ఆయన సినీ కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికుల సమాఖ్యను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడిగా పనిచేశారు. హైదరాబాద్ మహానగరంలో సినీ కార్మికుల సగం సంపాదన ఇంటి అద్దెలకే పోతున్నందున వారికి సొంతిల్లు ఉంటే బాగుంటుందని అనుకుని తన పదెకరాల భూమిని దానం చేసేశారు. అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి మరికొంత భూమి కూడా ఇప్పించారు. సంపాదించే డబ్బులతో కుటుంబాన్ని హాయిగా పోషించుకుంటున్నారు. తమ కోసం ఇంత చేసిన ప్రభాకర్ రెడ్డిని వారు ఎప్పటికీ మరిచిపోరు. కామ్రేడ్ అనే తెలుగు చిత్రానికి కూడా దర్శ కత్వం వహించారు. ఆ చిత్రం రీ రికార్డింగ్ జరుగుతున్న సమయంలోనే మనవరాలితో ఆడుకుంటూ హఠాత్తుగా గుండె పోటు కు గురై 1997 నవంబర్ 26న తుది శ్వాసవిడిచారు.

దాసరి దుర్గా ప్రసాద్

# లడ్డు ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు

- అత్యంత నాణ్యత ప్రమాణాలతో లడ్డు ప్రసాదం తయారీ.
- మూలా నక్షత్రం రోజు కోసం రెండున్నర లక్షల లడ్డూలు సిద్ధం.
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన





**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** లడ్డు ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని.. అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అమ్మవారి లడ్డు, అన్న ప్రసాదాలను తయారు చేయడంతో పాటు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అవసరమైన లడ్డూలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడ బ్రాహ్మణ వీధిలో నిర్వహిస్తున్న లడ్డూ ప్రసాద తయారీ కేంద్రం (లడ్డూ పోటు), అన్న ప్రసాద తయారీ కేంద్రాలను కలెక్టర్ సృజన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన అమ్మవారి లడ్డు ప్రసాదాల తయారీలో అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వాడుతున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ ను పరీక్షలు నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరుగుతోందని, ఫలితాలను నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.లడ్డు పోటు,అన్న ప్రసాద తయారీకి వినియోగించే ముడి సరుకులు, ద్రవ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఎస్వోపీ ప్రకారం ధ్రువీకరించిన మేరకు నాణ్యమైన ముడి సరుకులను వినియోగిస్తున్నారని, తయారీ విధానంలో జాగ్రత్తలు పాటిస్తున్నారన్నారు. నవరాత్రి ఉత్సవాలలో ఇప్పటివరకు ప్రతిరోజు 60 నుంచి 70 వేల వరకు లడ్డూలను విక్రయిస్తున్నట్లు వివరించారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలలో 25 లక్షల లడ్డూలు విక్రయించే అవకాశం ఉందన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రెండున్నర నుంచి మూడు లక్షల లడ్డూలను సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైతే ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్, భవాని ఘాట్లలో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చునన్నారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ అధికారులకు సూచించామన్నారు. అన్న ప్రసాదం విషయంలోనూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు వివరించారు. రోజుకు 25 వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. కట్టె పొంగలి, పులిహోర, దద్యోజనం కూడా భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. అన్న ప్రసాదంపై భక్తులు అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు.మూలా నక్షత్రం రోజు జగన్మాత సరస్వతి దేవిగా దర్శనం ఇస్తారు. మన పురాణ గ్రంథాల ప్రకారం అలంకారాలలో ఈ అలంకారానికి ఒక విశిష్టమైన గుర్తింపు ఉంది. సర్వ విద్యలకు అనుష్టాన దేవత అయిన సరస్వతి రూపాన్ని దర్శించేందుకు భక్తులు ప్రాధాన్యత ఇస్తారని, సరస్వతి దేవి రూపంలో ఉన్న జగన్మాతను దర్శించుకుంటే సర్వవిద్యాపారంగతులు అవుతారనే అచంచలమైన విశ్వాసంతో భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు అన్ని ఇప్పటికే చేశామన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, అన్నదానం కేంద్రాలలో ఏర్పాట్లు, మంచినీరు, మజ్జిగ, పసిపిల్లలకు వేడి పాలు వంటి అవసరాలతో పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. లడ్డు పోటు, అన్న ప్రసాద తయారీ కేంద్రాల తనిఖీలలో కలెక్టర్ వెంట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమ, ఏ.ఈ.ఓ. పి. చంద్రశేఖర్,సూపరింటెండెంట్ వై. హేమదుర్గ, సిబ్బంది కే. సీతారామయ్య, జగన్నాథరావు, ఆదినారాయణ, ఎ.కే.డి. కృష్ణ తదితరులు ఉన్నారు.

## తిరుమలలో నిబంధనలు పాటించని హోటళ్ళు, వాహనాలపై చర్యలు



**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** తిరుమలలో నిబంధనలు పాటించని హోటళ్ళు, వాహనాలపై టీటీడీ ఎస్టేట్, రవాణా విభాగాలు సోమవారం చర్యలు తీసుకున్నాయి. తిరుమలలో ఆదివారం టీటీడీ ఎస్టేట్ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా భక్తులకు అధిక ధరలకు తినుబండాలు విక్రయిస్తూ, పరిశుభ్రత లేని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, దుకాణాలను అధికారులు సీజ్ చేశారు. తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు దేశ విదేశాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో, తనిఖీలు నిర్వహించారు. తొలుత పిఎసి- 2 (మాధవ నిలయం) వద్ద అధిక ధరలకు విక్రయిస్తున్న ఒక టీ దుకాణం, రెండు ఫ్యాన్సీ షాపులను సీజ్ చేశారు. అనంతరం గోవర్ధన్ సత్రాల వద్ద టీటీడీ కేటాయించిన స్థలాల కంటే ఎక్కువ ఆక్రమించుకొని అపరిశుభ్రంగా ఫాస్ట్ ఫుడ్స్ నడుపుతూ భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్న 5 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను సీజ్ చేశారు. పిఎసి -1 దగ్గర ఎక్కువ స్థలం ఆక్రమించుకొని వ్యాపారం నిర్వహిస్తున్న 3 హాకర్ లైసెన్స్ దుకాణాలను తాత్కాలికంగా మూత వేసి లైసెన్స్ పత్రాలు తీసుకున్నారు. డిఎంబి రోడ్డులో భక్తులు నడిచేందుకు కూడా వీలు లేకుండా రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేసి వెళ్లారు. మరోసారి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీ వరాహ స్వామి అతిథి గృహం వద్ద దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్స్ నిర్వాహకులు పరిశుభ్రత పాటిస్తూ కేటాయించిన మేరకు వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా తిరుమలలో ట్యాక్సిడ్రైవర్లు, టెంపో ట్రావెలర్లు నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తుల నుండి వచ్చిన పిర్యాదు మేరకు టీటీడీ చర్యలు తీసుకుంది. చిలకలూరి పేటకు చెందిన సురేష్ అనే భక్తుడు తన కుటుంబసభ్యులతో కలిసి దర్శనానికి వచ్చి రామ్ భగీచ బస్టాండ్ వద్ద ఉన్న టెంపో ట్రావెలర్ డ్రైవరు దర్శనం కోసం శిలతోరణం క్యూ లైన్ వద్ద దింపుటకు 14 మందికి రూ.500 రూపాయలు మొత్తము తీసుకొని వారిని ఆక్టోపస్ సర్కిల్ దగ్గర దించి వెళ్ళిపోయాడు.దీనికి సంబంధించి భక్తులు కంప్లైంట్ చేయగా టెంపో ట్రావెలర్ డ్రైవర్ ని గుర్తించి చేసి వారి దగ్గర ఎక్కువ మొత్తం వసూలు చేసినందుకు వారిని ఆర్టీవోకు అప్పగించడం జరిగింది.

## ఆర్టీసీని లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తాం

### - వైస్ చైర్మన్ పీ.ఎస్ మునిరత్నం



**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రప్రతిక) ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ గా పి.ఎస్. మునిరత్నం ఆర్టీసీ హౌస్ లో అధికారుల సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం ఆర్టీసీ బస్సులను నడుపుతున్న ఘనత ఆర్టీసీ సంస్థకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉచిత బస్సు పథకాన్ని ముఖ్యమంత్రి ఆదేశాలతో అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి ఒక విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నాకు అతి ముఖ్యమైన ఆర్టీసీ వైఎస్ చైర్మన్ పదవి అప్పగించారన్నారు. పదవికి వన్నె తెచ్చేలా ఆర్టీసీ సంస్థను అభివృద్ధి బాటలో పయనించేలా చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, యువ నాయకులు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి 8 సార్లు శాసనసభ్యులుగా గెలిచిన చరిత్ర ఉందన్నారు. నాకు పదవి దక్కడం కుప్పం నియోజకవర్గానికే తలమానికం అన్నారు. ప్రతి క్రైసిస్ ని ఒక అవకాశంగా మలచుకుని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముందుకి తీసుకెళ్లగల సమర్థత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఉందని, ఇలాంటి ముఖ్యమంత్రి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. 2047 కు భారతదేశాన్ని ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఉండేలా చేయడంతోపాటు ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచేలా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఆర్టీసిని కార్మికులు, ఉద్యోగుల సహకారంతో అభివృద్ధి లో ముందుకు నడిపేలా పనిచేస్తామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ 50 వేల మంది కార్మికులతో ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు కార్మికులకు అభినందనలు తెలియజేశారు.చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి, వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం విజయవాడ వరదల్లో ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది 130 మంది కి రూ. 1500 విలువ గల నిత్యావసర సరుకుల కిట్ ను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ తరపున అందించారు. తోటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి సాయం అందించడం మంచి పరిణామం అని చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు తెలిపారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ విజయవాడ వరదల్లో సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని.. ముఖ్యమంత్రి రాత్రింభవళ్లు పనిచేసి ఆయా ప్రజలు మమూలు స్థితికి వచ్చేలా చేశారన్నారు. సహ ఉద్యోగులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ భాగస్వాముల ఆరోగ్యం, భద్రత కోసం అమెజాన్ ఇండియా ప్రత్యేక కార్యక్రమాలు



**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** భాగస్వామి శ్రేయస్సు కోసం తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, అమెజాన్ ఇండియా దయల్ 4242 సహకారంతో డెలివరీ భాగస్వామి కోసం అంబులెన్స్ సేవలను ప్రారంభించింది. ఈ ప్రయత్నం సురక్షత చర్యలను మెరుగు పరచడంతో పాటు, డెలివరీ అసోసియేట్ల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తుంది. అదనంగా, అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్ట్నర్, వారి డెలివరీ అసోసియేట్లు, ఐ హావ్ స్పేస్, ఫ్లెక్స్ కార్యక్రమాలలో 50 వేల మంది భాగస్వాములకు ప్రయోజ నాన్ని చేకూర్చే ఆరు నెలల సమగ్ర ఆరోగ్య క్యాంపెయిన్‌ను రూపొందించింది. డెలివరీ భాగస్వాములకు నేత్ర, దంత పరీక్షలతో సహా వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలను అందించ దంతోపాటు, కొనసాగుతున్న వారి సమగ్ర ఆరోగ్యం, మహిళా డెలివరీ భాగస్వాములకు ప్రసూతి కవర్‌తో సహా ప్రమాదవశాత్తు కవరేజీ గురించి అవగాహన కల్పించడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం. డెలివరీ భాగస్వాములకు సురక్షితమైన, సహాయక వాతావరణాన్ని పెంపొందించడంలో అమెజాన్ అంకితభావాన్ని ఈ బలమైన ప్రయత్నాలు చాటి చెబుతున్నాయి. అవసరమైన వైద్య సేవలను అందుకోవడాన్ని నిర్ధారిస్తూ, సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, అమెజాన్ భారతదేశం వ్యాప్తంగా డెలివరీ భాగస్వాములను శక్తివంతం చేస్తూ, వారికి రక్షణ కల్పించడం పట్ల తన తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## లీడ్ శిక్షా అవార్డుల ప్రదానం

**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ గ్రూప్ భారతదేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డుల కార్యక్రమాల్లో ఒకటైన శిక్షా అవార్డులను విజయవంతంగా అందించింది. వరుసగా రెండవ సంవత్సరం, లీడ్ గ్రూప్ అందించిన శిక్షా అవార్డులు, భారతదేశంలోని విద్యార్థుల అభ్యాసాన్ని మారుస్తున్న విద్యా నైపుణ్యం పట్ల అచంచలమైన అంకితభావాన్ని కలిగి ఉన్న అసాధారణమైన పాఠశాలలు, పాఠశాల నాయకులను గుర్తించి వేడుక చేశారు. విద్యార్థుల నేతృత్వంలోని సమావేశాలతో సహా పలు కార్యక్రమాల ద్వారా విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల ప్రమేయాన్ని ఇవి మెరుగుపరుస్తున్నాయని లీడ్ గ్రూప్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా వెల్లడించారు. స్కూల్ లీడర్‌షిప్‌పై మాస్టర్ క్లాస్ కూడా ప్రదర్శించినట్లు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో తన వినూత్న టూ-వీలర్ లోన్ సొల్యూషన్

- “టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్”ను ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్
- ద్విచక్ర వాహన కొనుగోలుదారుల కోసం ప్రత్యేక కార్యక్రమం
- కస్టమర్‌లు కొన్ని నిమిషాల్లోనే తమ లోన్ అర్హతను ముందస్తుగా చెక్ చేసుకోగలరు
- డీలర్‌షిప్‌లో 10 నిమిషాల్లో ఫార్మాలిటీలను పూర్తి చేయడంలో వోచర్ సహాయపడుతుంది
- కస్టమర్‌లు తమ కలల ద్విచక్ర వాహనాన్ని 24 గంటల్లో పొందడానికి మద్దతునిస్తుంది

**తిరుపతి, 07, అక్టోబర్, (ఆంధ్రపత్రిక) ;** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ, ఈ పండుగ సీజన్‌లో తమ కలల ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్‌ల కోసం వినూత్నమైన మరియు మొట్టమొదటిసారిగా ద్విచక్ర వాహన రుణ పరిష్కారమైన “టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్”ను ఆవిష్కరిస్తున్నట్లు ఈరోజు ప్రకటించింది.వై ఎస్ మిస్టర్ చక్రవర్తి, శ్రీరామ్ ఫైనాన్స్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చొరవ గురించి మాట్లాడుతూ, “టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ని పరిచయం చేస్తున్నందుకు మేము గర్విస్తున్నాము, ఇది వినియోగదారులందరికీ వారి ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి గొప్ప ప్రయోజనాన్ని అందిస్తుంది. పండుగల సీజన్‌లో శ్రీరామ్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద ద్విచక్రవాహనాల ఫైనాన్షియర్‌లలో ఒకటి మరియు ఈ చొరవ ఆంధ్రప్రదేశ్‌లో మా స్థానాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.మిస్టర్ చక్రవర్తి ఇంకా ఇలా జోడించారు, “వినియోగదారులు సాధారణంగా కొనుగోలు చేయడానికి ముందు వారి ఎంపికలను పరిగణలోకి తీసుకోవడానికి మరియు విస్తృతమైన పరిశోధనను నిర్వహించడానికి చాలా సమయం తీసుకుంటారు. కానీ ప్రజలు తరచుగా ఆర్థిక భాగాన్ని మరచిపోతారు, ఇది రుణదాతను ఎన్నుకునేటప్పుడు ఆందోళన కలిగిస్తుంది. తాము ఎంచుకున్న ద్విచక్రవాహనం కోసం రుణం పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేసుకోవచ్చని చాలా మందికి తెలియదు. కస్టమర్‌లు టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌తో వారి రుణ అర్హతను ముందుగా ధృవీకరించవచ్చు, ఫైనాన్సింగ్ అందుబాటులో ఉందని వారికి జ్ఞానాన్ని అందించి, వారి ఆదర్శ ద్విచక్ర వాహనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది.”టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్ ద్విచక్ర వాహన రుణం కోసం కస్టమర్ అతను/ఆమె అర్హత పొందారో లేదో, అర్హత మొత్తం, వడ్డీ రేటు మరియు ఆ తర్వాత రుణం యొక్క కాల వ్యవధిని తెలుసుకోవడానికి తీసుకునే సమయాన్ని తగ్గించడానికి రూపొందించబడింది.కస్టమర్‌లు శ్రీరామ్ ఫైనాన్స్ వెబ్‌సైట్ లేదా శ్రీరామ్ వన్ యాప్‌లో, తమ గురించి మరియు తాము కొనుగోలు చేయాలనుకుంటున్న ద్విచక్ర వాహనం గురించి ప్రాథమిక వివరాలను పూరించాలి మరియు క్షణాల్లో డౌన్ పేమెంట్ మొత్తం మరియు లోన్ అర్హతతో సహా లోన్ మొత్తానికి సంబంధించిన సమాచారాన్ని పొందుతారు. అప్పుడు వారు చేయాల్సిందల్లా వారి టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ని డౌన్‌లోడ్ చేసుకొని లోన్ అప్లికేషన్ అప్రూవల్ కోసం అవసరమైన డాక్యుమెంట్‌లతో పాటు డీలర్‌షిప్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్ ప్రతినిధికి సమర్పించాలి, ఈ ప్రక్రియ సాధారణంగా 10 నిమిషాల్లో పూర్తవుతుంది. లోన్ 24 గంటలలోపు పంపిణీ చేయబడుతుందిలి మరియు కస్టమర్ తన కలల ద్విచక్ర వాహనాన్ని ఇంటికి తీసుకెళ్ళవచ్చు.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి టార్గెట్ ప్రేక్షకులతో టూ-వీలర్ లోన్ ఎలిజిబిలిటీ వోచర్‌ను ప్రోత్సహించడానికి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్ వంటి 12 రాష్ట్రాలలో విస్తృత డిజిటల్ మరియు ఆఫ్‌లైన్ ప్రచారాన్ని ప్రమోట్ చేయడానికి ప్లాన్ చేసింది. సోషల్ మీడియాలో కూడా ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రచారం ద్వారా ప్రోమోలకు మద్దతు లభిస్తోంది.

## గుంటూరులో పీఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

### -ఏపీలోని పీఎంజే షోరూమ్‌ల శ్రేణిలో మరో కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించిన గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి




**గుంటూరు, అక్టోబర్ 07, (ఆంధ్రపత్రిక) :** దక్షిణ భారత్ లో అత్యంత ప్రజాదరణ పొందిన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ గుంటూరులో తమ కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. దక్షిణ భారత్ తో పాటు పీఎంజే వేదికగానూ 38 పైగా స్టోర్‌లతో దూసుకు పోతున్న పీఎంజే బ్రాండ్... తదుపరి విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఔట్‌లెట్‌ని గుంటూరు ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి ప్రారంభించగా... ఈ కార్యక్రమంలో పీఎంజే జ్యువెల్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధినేత శ్రీ హైదర్ అలీ, పీఎంజే జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ కందకూరి అరవింద్ కుమార్, పీఎంజే జ్యువెల్స్ గుంటూరు స్టోర్ మేనేజర్ మహేష్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ ఎలైట్ షోరూమ్‌లో పీఎంజే నమ్మకమైన కస్టమర్‌లు భారీగా తరలివచ్చి బ్రాండ్ మార్క్ ను తెలియజేశారు. ఆభరణాలకు సంబంధించి గుంటూరులోని వినియోగదారుల వివిధ రకాల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఈ స్టోర్ క్యూరేట్ చేయబడింది. ముఖ్యంగా వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లలో డిజైన్‌ల విస్తృత ప్రదర్శనను ఇక్కడ ఏర్పాటు చేశారు. మునుపెన్నడూ చూడని హస్తకళాకృతులతో పీఎంజే రూపొందించిన అత్యుత్తమ, డిజైనర్ ఆభరణాల శ్రేణి ఈ స్టోర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. వివాహ వేడుకల ఆభరణాలు, ఆఫీసు, పార్టీ వేర్, సాధారణ రోజువారీ దుస్తులకు అనువైన తేలికపాటి క్రియేషన్‌లు తదితర అద్భుత ఆభరణ సేకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినూత్నంగా డిజైన్ చేసిన డైమండ్ బ్రైడల్ ఆభరణాలు ఈ తరం ఫ్యాషన్ ఔత్సాహికులకు ఏకైక వేదికగా పీఎంజే నిలుస్తుందని, కస్టమర్లందరికీ అబ్బురపరిచే డిజైనర్ శ్రేణిని అందజేస్తుందని వాగ్దానం చేసింది.ఈ స్టోర్ ప్రారంభోత్సవంలో భాగంగా గుంటూరు ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి మాట్లాడుతూ.. "గుంటూరులో ఇలాంటి ఎలైట్ జ్యువెలరీ స్టోర్‌ని స్వాగతిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. పీఎంజే జ్యువెల్స్ మొత్తం బృందానికి మా హృదయపూర్వక అభినందనలు. పీఎంజే జ్యువెల్స్ ఎప్పటిలానే తమ కస్టమర్‌లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించగలదని నేను నమ్ముతున్నాను. అంతేకాకుండా ఒక కస్టమర్‌గా నేను గుంటూరులోని ఆభరణాల ప్రియులందరినీ ఈ స్టోర్ ఆకర్షిస్తుందని హామీ ఇవ్వగలనని" తెలిపారు. అనంతరం పీఎంజే జ్యువెల్స్ స్టేట్ హెడ్ హైదర్ అలీ మాట్లాడుతూ.., "అద్భుతమైన సాంస్కృతిక, సాంప్రదాయ వారసత్వంతో పీఎంజేలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో గుంటూరు ప్రధానమైనది. ఈరోజు గుంటూరులో మా పీఎంజే జ్యువెల్స్ స్టోర్‌ని ప్రారంభించడం, ఈ సందర్భంగా నగరంలోని ఆభరణాల ప్రేమికుల ఆతిథ్యం, ప్రేమను చూసి ముగ్ధుడినైపోయానని అన్నారు. గుంటూరుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆభరణాల ప్రియులు ఈ కొత్త స్టోర్‌లో మా సరికొత్త డిజైన్‌లను ఖచ్చితంగా ఇష్టపడతారు. షోరూమ్‌ని సందర్శించే మా కస్టమర్‌లందరికీ అద్భుతమైన అనుభవాన్ని అందిస్తామని" పేర్కొన్నారు.పీఎంజే జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ కందకూరి అరవింద్ కుమార్, పీఎంజే జ్యువెల్స్ గుంటూరు స్టోర్ మేనేజర్ మహేష్ కృష్ణ చైతన్య తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.., "పీఎంజే జ్యువెల్స్ ఇన్నేళ్లుగా కొనసాగిస్తున్న వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుంది, ఆభరణాల వేదికపైన ప్రసిద్ధి చెందిన పీఎంజే జ్యువెల్స్... రిటైల్ షాపింగ్ అనుభవంలో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఆతిథ్యాన్ని అనుభవించడానికి ప్రతి ఒక్కరినీ మేము స్వాగతిస్తున్నామని" తెలిపారు. పీఎంజే జ్యువెల్స్‌లోని డిజైన్‌లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన నైపుణ్యం, నాణ్యతను ప్రతిబింబి స్తాయి. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రదర్శించబడిన కొత్త డిజైన్‌లను స్థానిక కస్టమర్‌లు స్వయంగా పరిశీలించి, ట్రయల్స్ చూసి వాటి సోయగాలను ఆశ్చర్యకితులయ్యారు.

## గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్న ఆంధ్రప్రదేశ్ చేనేత, హస్తకళలు

### కేంద్ర చేనేత అభివృద్ధి కమీషనర్ డాక్టర్ ఎం.బీనా

### దసరా నేపథ్యంలో డిల్లీలో రెండు వారాల చేనేత ప్రదర్శన, అమ్మకం

### నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనే లక్ష్యం: సునీత



**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాలు, హస్తకళలు గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నాయని భారత ప్రభుత్వ చేనేత మంత్రిత్వ శాఖ అభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఎం. బీనా అన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాలు సరసమైన ధరను కలిగి ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చేనేత, జౌళి శాఖ దసరా వేడుకల నేపథ్యంలో న్యూఢిల్లీ జనక్‌పురిలోని డిల్లీ హాట్‌లో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళ ప్రదర్శనను కమీషనర్ సోమవారం ప్రారంభించారు. అక్టోబరు 20 వరకు 2 వారాలు పాటు ఈ ప్రదర్శన, అమ్మకం జరగనున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ బీనా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పత్తి ఎంతో నాణ్యత కలిగి ఉంటుందని, తద్వారా మంచి డిమాండ్ పొందగలుగుతుందని, అదే రీతిన చేనేత వస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత మాట్లాడుతూ నేత కార్మికులు, చేతివృత్తుల వారి ఉత్పత్తులకు తగిన మద్దతు ఇవ్వడం, నిరంతర ఉపాధిని సృష్టించటమే ధ్యేయంగా ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. నేత కార్మికులు ఈ రంగంలో తమ జీవనోపాధిని కొనసాగించగలిగేలా వారికి అమ్మకాల మద్దతు అత్యావశ్యకమన్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమీషనర్ జి. రేఖా రాణి ఆంధ్రప్రదేశ్ చేనేత, హస్తకళల వారసత్వాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రుల చేనేత, హస్తకళలను కొనుగోలు చేయడానికి ఢిల్లీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎగ్జిబిషన్‌లో మొత్తం 26 స్టాళ్లను ఏర్పాటు చేయగా, 20 చేనేత, 6 హస్తకళల స్టాళ్లు ఉన్నాయి. గద్వాల్, ధర్మవరం పట్టు చీరలు, కలంకారి ఉత్పత్తులు, పోలవరం, ఉప్పాడ జమధాని, అంగర, కుప్పడం, వెంకటగిరి, బొబ్బిలి చీరలు, పొందూరు ధోతీలు ప్రదర్శనలో ఆహుతులను ఆకర్షిస్తున్నాయి. ఉన్నాయి. బెడ్ షీట్లు, తువ్వాళ్లు, దుప్పట్లు, వాల్ హ్యాంగింగ్‌లు, గృహోపకరణాలు ప్రదర్శించబడ్డాయి. హస్తకళల స్టాల్స్ లో చెక్క బొమ్మలు, తోలుబొమ్మలాట, కలంకారి బ్లాక్ ప్రింటింగ్ వంటి విలక్షణమైన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు.

## సర్వభూపాల వాహనంపై శ్రీ కాళీయ మర్ధనుడి అలంకారంలో

# శ్రీ మలయప్ప





**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై కాళీయ మర్ధనుడి అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

సర్వభూపాల వాహనం - యశోప్రాప్తి

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్రృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు.వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కల్పవృక్ష వాహనసేవలో కళాబృందాలు

# అద్భుత ప్రదర్శన



**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 4వ రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహనసేవలో వివిధ రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 20 కళాబృందాలు, 527 మంది కళాకారులు పాల్గొని తమ తమ కళాకృతులతో స్వామి వారిని ఆట పాటలతో సేవించున్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళా బృందాలతో పాటు, జారండ్, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రల నుండి వచ్చిన కళా బృందాలు ప్రదర్శించిన తీరు భక్తులను సంభ్రమాశ్చర్యాలతో, భక్తిరసాన్ని నింపాయి. తిరుపతి శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు, హైదరాబాద్ నుండి వచ్చిన శ్రీ గణేశ్ బృందం కొమ్ము కోయ, గోండు నృత్యం భక్తులను ఆకట్టుకున్నాయి. వికారాబాద్ నుండి వచ్చిన శ్రీ అశోక్ బృందం ప్రదర్శించిన కోయ నృత్యం, రాజమండ్రికి చెందిన శ్రీమతి రాణి బృందం కేరళ డ్రమ్స్, కడపకు చెందిన శ్రీబాబు బృందం ప్రదర్శించిన డప్పుల విన్యాసాలు అలరించాయి. బెంగళూరుకు చెందిన దీప్తి బృందం ప్రదర్శించిన కృష్ణామృత కల్పమ్ రూపకం, గురువాయూర్ కు చెందిన పి.టి.చంద్రన్ బృందం ప్రదర్శించిన తిరువట్టకాళి అనే ప్రదర్శన, జారండ్‌కు చెందిన రూప్ సింగ్ బృందం ప్రదర్శించిన ఛండాలి నృత్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.గుంటూరుకు చెందిన విజయలక్ష్మి ప్రదర్శించిన కాశ్మీరీ నృత్యం రెండు కళ్ళు చాలవు అన్నట్లు సాగింది. తమిళనాడుకు చెందిన సంధ్య బృందం ప్రదర్శించిన భరతనాట్యం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తిరుపతి పట్టణాలకు చెందిన కోలాట బృందాలు ప్రదర్శించిన తీరు భక్తులను ఎంతగానో అలరించాయి.





























## కల్పవృక్ష వాహనంపై వేణుగోపాలస్వామి అలంకారంలో

# శ్రీ మలయప్ప

**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి వేణుగోపాలస్వామి అలంకారంలో కల్ప వృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్ఠితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం - ఐహిక ఫల ప్రాప్తి**

క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి.

అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం శ్రీవారు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకటయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారికి

# శ్రీవిల్లిపుత్తూరుమాలలు



**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వా మివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లి పు త్తూరు నుండి గోదాదేవి మాలలు సోమవారం తిరుమ లకు చేరుకున్నాయి. ముందు గా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొ చ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.

**రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు :**

ఆండాళ్ మాల – షికామణి మాల అని కూడా పిలువబడే రెండు దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు.

**భూదేవి అవతారం గోదాదేవి**

శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, డెప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు శ్రీ రంగరాజన్, శ్రీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి గరుడ సేవకు వచ్చే భక్తులకు అంకితభావంతో

# సేవలు అందించండి

### సమన్వయంతో భక్తులకు సేవలు అందించండి : అదనపు ఈవో



**తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రముఖమైన గరుడసేవకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు హృదయపూర్వకంగా సేవలందించాలని టిటిడి ఈవో జె .శ్యామలరావు పిలుపునిచ్చారు. గరుడ సేవకు డిప్యూటేషన్ పై నియమితులైన ఉద్యోగులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వర్తించాలని, తమ పనిలో తమ హృదయాన్ని అంకితం చేయాలని టీటీడీ ఈవో కోరారు. తిరుమల ఆస్థాన మండపంలో సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా సిబ్బందిని ఉద్దేశించి టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో మాట్లా డుతూ, ఈ ఏడాది నాలుగు మాడ వీధుల్లోని 183 గ్యాలరీల్లో గరుడసేవ ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేశామన్నారు. గ్యాలరీలలో వేచి ఉన్న యాత్రికుల సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ఒక కో-ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "పరిష్కరించలేని సమస్య ఏదైనా ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమన్వయం మరియు సమిష్టి కృషి చాలా ముఖ్యమైనవి," అని ఈవో అన్నారు. అంతకుముందు అదనపు ఈవో మాట్లాడుతూ, ప్రతి డిప్యూటేషన్ ఉద్యోగి తన పని ప్రదేశంలో ముందుండాలన్నారు. "మేము గత సంవత్సరాల కంటే మెరుగైన సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేని సేవలను అందించడం కోసం ఎక్కువ మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. తూర్పు మాడ వీధి 176, దక్షణం 76, పడమర 129, ఉత్తరం 182 కోసం నాలుగు మడ వీధులలో 180 గ్యాలరీలలో మొత్తం 563 సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. విధులలో 360 మంది సహాయక సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. తాజా సమాచారం మేరకు తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారని, మంగళవారం ఉదయం 10 గంటలకే గ్యాలరీలన్నీ నిండిపోయే అవకాశాలున్నాయని జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు పాల పంపిణీని ఇప్పటి నుంచే ప్రారంభిస్తామన్నారు. సివిఎస్ఓ శ్రీధర్ మాట్లాడుతూ, వాహ న సేవలు పూర్తయిన వెంటనే ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులను బయటకు పంపేందుకు ప్రణాళిక బద్ధంగా ప్రతి వీధికి ఒక ఏవిఎస్ఓ ని ఇన్‌ఛార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో యాత్రికులను తరలించేందుకు మాడ వీధులను ఖాళీగా ఉంచుతామన్నారు. అధికారులందరికీ హ్యాండ్ సెట్‌లు అందజేస్తామని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వారు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించి సమస్యను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. గరుడసేవ రోజున ప్రత్యేకంగా నాలుగు మాడ వీధుల్లో 1500 మంది శ్రీవారి సేవకులతో అన్నప్రసాదం, తాగునీరు పంపిణీ చేయనున్నట్లు టీటీడీ చీఫ్ పీఆర్వో డాక్టర్ టి.రవి తెలిపారు. అన్నప్రసాదం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రసాదాల మెనూను పక్కాగా ప్లాన్ చేశామని, ఎలాంటి సమస్య లేకుండా పోలీసులు, విజిలెన్స్ సహకారంతో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, విజిఓ సురేంద్ర మరియు ఇతర సెక్టోరల్ అధికారులు, సీనియర్ అధికారులు, ఇన్‌ఛార్జ్ అధికారులు, డిప్యుటేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలి

**ఉద్యోగల సరెండర్ లీవు బిల్లులు అనేక సంవత్సరాలుగా సి.ఎఫ్.ఏం.ఎస్.లోనే పెండింగ్ లో ఉన్నాయి..**

**కనీసం పోలీసు ఉద్యోగులకు అయినాసరే సరెండర్ లీవులైన దసరా పండుగకు చెల్లించండి...**

**ఉద్యోగులు వారి కుటుంబ తక్షణ అవసరాల కోసం దాచుకున్న జీ.పీ.యఫ్ / జడ్పీ.పి.యఫ్ దబ్బులు వెంటనే చెల్లించాలా చర్యలు తీసుకోవాలి**



**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** సోమవారం కర్నూలు కలెక్టర్ గారి కార్యాలయం ప్రాంగణం లోని రెవెన్యూ భవన్ నందు ఉదయం 11.30గంటలకు జరిగిన పత్రికా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు గారు మాట్లాడుతూ....రాష్ట్రంలో నేడు మెజారిటీ ఉద్యోగుల కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ఈ కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు ఉద్యోగులు పెట్టుకున్నారు. ఇంటి అద్దె చెల్లింపు, నెల వారి సరుకులు, పిల్లల స్కూలు ఫీజులు, మెడికల్ ఖర్చులు, లోన్లు, తదితర విషయాల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందికి గురై గత ప్రభుత్వ హయంలో అప్పులకోసం చేయి చాచాల్సి వచ్చి అత్మభినాం చంపుకునే పరిస్థితి నుండి నేడు ఠంచనుగా ఒకటో తేదీన జీతం/పెన్షన్ చెల్లిస్తూ, గతంలో కోల్పోయిన గౌరవాన్ని , ఆత్మాభిమానాన్ని కాపాడిన ముఖ్యమంత్రి వర్యులూారా చంద్రబాబు నాయుడు గార్కి ఏ.పి.జే.ఏ.సి అమరావతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. 2022 నుండి పదవీ (రిటైర్) విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనగా ఎన్క్యాష్మెంట్ ఆఫ్ ఎర్నెడ్ లీవు, జి.ఐ.ఎస్/ ఏ.పీ.జి.యల్.ఐ, డి.ఎ / పీ.ఆర్.సి అరియర్స్ లాంటి ఆర్థిక ప్రయోజనాలు నేటికీ అందక పోవడంతో వారంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అగుచున్నారు. 62 సంవత్సరాల వయసులో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని ఈ రోజుల్లో...

దాదాపు 3 దశాబ్దాల పైబడి గౌరవప్రధంగా విధులు నిర్వర్తించి రిటైర్ అయిన ఉద్యోగికి సకాలంలో పదవీ విరమణ ప్రయోజనాలు అందకపోవడంతో కుటుంబంలో మెడికల్ ఖర్చులు, బిడ్డల చదువులు , పెళ్ళిళ్ళు చేయడం కోసం అధిక వడ్డీలతో అప్పుల కొరకు చేయి చాచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే కల్పించుకుని వారికి చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలు మరియు బకాయిలు వెంటనే చెల్లించాలని తద్వారా రిటైర్ అయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బిల్లులు సి.ఎఫ్.ఏం.ఎస్. లోనే రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండి, వాటి తాలూకా ఇన్కమ్ టాక్స్ కూడా కట్టించుకున్నప్పటికీ బిల్లులు మాత్రం నేటికీ ఉద్యోగులకు జమ కాలేదు. మరీ ముఖ్యంగా రేయింబవళ్ళు కష్టపడి పనిచేసే పోలీసు ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవులు సకాలములో పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనుక కనీసం వీరికైనా సరే దసరా పండుగకు వారికి న్యాయబద్ధంగా చెల్లించాల్సిన సరెండర్ లీవులు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.గతంలో ప్రకృతి వైపరీత్యాలు మరియు కరోనా మహమ్మారి సమయంలో ఉద్యోగుల రెండు రోజుల వేతనాన్ని, నెల జీతాల చెల్లింపు వాయిదా వేసుకుని ప్రభుత్వానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇటీవల ఎడతెరిపి లేని వర్షాలు, బుడమేరు వాగు వరద విజయవాడ ను అతలాకుతలం చేసిన నేపథ్యంలో వరద బాధితుల ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇచ్చి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. ప్రభుత్వం అసెంబ్లీ లో చేసిన ప్రకటన ప్రకారం ఉద్యోగులకు సుమారు 22 వేల కోట్లు బకాయిలు చెల్లించాల్సి (డి.ఎ/పీ.ఆర్.సి అరియర్స్ తదితర) ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కనీసం రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగులు దాచుకున్న జీ.పీ.యఫ్/ఏపీ జీ యల్ ఐ డబ్బులు, ఉద్యోగులకు, పోలీసులకు సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని కోరారు. మిగిలిన వేల కోట్ల బకాయిలు, ఐ.ఆర్ ప్రకటన, 12వ పీ.ఆర్. సీ అమలు తదితర అంశాలుపై గౌ॥ ముఖ్యమంత్రి గారు వీలైనంత త్వరగా ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి, తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ పత్రికా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కోశాధికారి మరియు పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనపర్తి సంగీతరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిసెట్టీ వెంకట రాజేష్, క్లాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యస్.మల్లేశ్వర రావు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి జి.సులోచనమ్మ, గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య, కర్నూలు జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ వి.గిరి కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా చైర్మన్ పి.రామచంద్ర రావు మరియు రెండు జిల్లాల జేఏసీ అమరావతి నాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకో??

### తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



**విజయవాడ, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటికి రావాలంటే పచ్చి పిల్లలైనా పెద్దవాళ్ళు అయిన శవం అయితే చాలు పుంగనూరు బాలిక మృతి కేసులో డ్రామాలు ఆడుతున్న , జగన్మోహన్ రెడ్డి, అతని భార్య భారతి రెడ్డి నడిపే సాక్షి, దారుణమైన ప్రచారం చేసారు. తమ నీచ రాజకీయాలు కోసం, ఒక చిన్న పాప చావుని కూడా జగన్మోహన్ రెడ్డి వాడుకు న్నారు. పుంగనూరు వెళ్లి శవ రాజకీయం చేయాలని బెంగుళూరులో ఉండే జగన్మోహన్ రెడ్డి ప్లాన్ చేసి, చెన్నై లో ఉండే జబర్దస్త్ నటి రోజాను, హైదరాబాద్ లో ఉండే యాంకర్ ని రంగంలోకి దింపి, స్క్రిప్ట్ ఇచ్చి తనకు అలవాటు అయిన నాటకం పండించాలని జగన్మోహన్ రెడ్డి అనుకున్నాడు. అయితే బాలిక తల్లిదండ్రులు మాత్రం ఈ నీచ రాజకీయాన్ని తిప్పి కొట్టారు. జగన్మోహన్ రెడ్డి నువ్వేమి మమ్మల్ని పరామర్శించాల్సిన అవసరం లేదని, నీ రోత పేపర్ లో తమ పాప పై నీచమైన రాతలు రాయకుండా ఉంటే చాలని పాప తల్లిదండ్రులు అక్కడున్న ప్రజలు వేడుకున్నారు. తాము ఫిర్యాదు ఇచ్చిన వెంటనే ప్రభుత్వం, పోలీసులు అధికారులు వెంటనే స్పందించిన తీరు గురించి పాప తల్లిదండ్రులు వివరించారు. బాధలో ఉన్న మా కుటుంబంతో, శవ రాజకీయాలు చేయొద్దని పాప తల్లిదండ్రులు వేడుకున్నారు. దీంతో బాధితులే తమని ఛీ కొట్టటంతో, అక్కడకి వెళితే చెంప దెబ్బలు తప్పవని గ్రహించిన జగన్మోహన్ రెడ్డి, చేసేది ఏమి లేక పుంగనూరు పర్యటన వాయిదా వేసుకుని, బెంగుళూరులోనే ఉండి పోయాడు మంచి చేయాలని ఆలోచనతో వస్తే ప్రజలు సంతోషించేవారు జబర్దస్త్ రోజా, ప్రతివత పరమాన్నం వండిన చందాన మాట్లాడుతున్న యాంకర్ శ్యామల ....జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు

## ఐఐఎల్ ఎస్పీఎఫ్ టెక్నాలజీతో ‘టోరీ సూపర్’ ప్రారంభం

### – ఇది మొక్కజొన్న భద్రతకు భరోసా..




**విజయవాడ, అక్టోబర్ 7,(ఆంధ్రపత్రిక) ;** మొక్కజొన్న పంట భద్రతకు భరోసా ఇచ్చే ‘టోరీ సూపర్’ ను ఆగ్రో కెమికల్ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ (ఐఐఎల్) ప్రారంభించింది. ఈ సందర్భంగా ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ ఇది ఎస్పీఎఫ్ టెక్నాలజీతో కలదన్నారు. ఈ టెక్నాలజీ వల్ల పంటలు హెర్బిసైడ్ ప్రభావానికి తట్టుకుని ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. మొక్కజొన్న రైతుల ఉత్పాదకతను పెంచేందుకు ఇది సహాయపడుతుందని పేర్కొన్నారు. ఉత్పాదకతను పెంచడంలోనూ స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలోనూ అగ్రశ్రేణి ఉత్పత్తులతో రైతులను సన్నద్ధం చేయడంలో మా నిబద్ధతకు ఈ ఆవిష్కరణ నిదర్శనమన్నారు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రెండింటిలోనూ జాబితా చేయబడినదన్నారు. ఈ సందర్భంగా ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ వీకే గార్గ్ మాట్లాడుతూ ఈ టోరీ సూపర్ అనేది ఐఐఎల్ ఆర్–డీ బృందంచే అభివృద్ధి చేయబడిన ఎస్పీఎఫ్ సాంకేతికతపై ఆధారపడిన ప్రత్యేకమైన హెర్బిసైడ్ అన్నారు. దీనిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయడానికి ప్రదర్శనలు నిర్వహించామని తెలిపారు. ఈ ఉత్పత్తి మొక్కజొన్న రైతుల డబ్బుకు తగిన విలువను అందించగలదని పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలోనే దీనిని ప్రముఖ మొక్కజొన్న హెర్బిసైడ్ బ్రాండ్‌లలో ఒకటిగా చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ ఉత్పత్తికి వాణిజ్య భాగస్వాములు, రైతుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. మా ‘ట్రాక్టర్ బ్రాండ్’ ఉత్పత్తుల శ్రేణిలో మరొక వినూత్న ఉత్పత్తిని జోడించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ ఉత్పత్తితో వేగవంతమైన కలుపు నియంత్రణ, మూడు నాలుగు రోజులలో కనిపించే ఫలితాలు, సంప్రదాయ హెర్బిసైడ్‌లకు మించి 15 రోజుల వరకు కలుపు నియంత్రణ దీని ప్రత్యేకత అన్నారు.

## అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్

### – ఎడ్యుకేషనల్ అసెస్ మెంట్ 2025–26 అడ్మిషన్లు ప్రారంభం

**విజయవాడ, అక్టోబర్ 7(ఆంధ్రపత్రిక) ;** బెంగళూరులోని అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ – ఎడ్యుకేషనల్ అసెస్ మెంట్ ప్రోగ్రామ్ కు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వైస్ ఛాన్సలర్ ఇందు ప్రసాద్ తెలిపారు. ఈ ఒక సంవత్సరం పార్ట్ టైమ్ ప్రోగ్రామ్ మూల్యాంకనం రంగంలో సిద్ధాంతం అభ్యాసం సమతుల్య మిశ్రమం, ఆన్లైన్, క్యాంపస్ కాంపోనెంట్లను కలిపి బ్లెండెడ్ మోడ్లో అందించనున్నారని పేర్కొన్నారు. మూల్యాంకనాల సంస్కృతిలో సానుకూల మార్పును తీసుకురావడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు స్వభావాలను అందించడం ద్వారా విద్యా రంగంలో పని చేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ విద్యావేత్తలు, విద్యా అధికారులు ఇతర నిపుణులతో సహా కీలక భాగస్వాముల మధ్య సామర్థ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. కనీసం రెండేళ్ల పాటు విద్యలో పనిచేసే నిపుణుల కోసం ఈ ప్రోగ్రామ్ ను రూపొందించారు. వారు ఉపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్లు, టీచర్ ఎడ్యుకేటర్లు, కరిక్యులమ్ డిజైనర్లు, టెస్ట్ పేపర్ డెవలపర్లు, పాఠ్యపుస్తక రచయితలు, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్లు, అసెస్మెంట్ ప్రాక్టీషనర్లు మరియు ఏదైనా ఇతర ఎన్జీవో ప్రొఫెషనల్స్ కావచ్చు.ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు వీటిని చేయడానికి వీలు కల్పిస్తుంది: మూల్యాంకన భావనలు, సూత్రాలు, విధానాలు మరియు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో వాటి పాత్రపై సమగ్ర అవగాహనను అభివృద్ధి చేయండి. సామర్థ్య ఆధారిత పరీక్ష పత్రాలు, ప్రాజెక్టులు, పోర్ట్ ఫోలియోలు, రూబ్రిక్స్, చెక్ లిస్టులు, సమూహ మదింపులు మరియు స్వీయ–మదింపులు వంటి చెల్లుబాటు అయ్యే మరియు నమ్మదగిన మదింపు సాధనాలను రూపొందించండి. విద్యార్థుల అభ్యసన మరియు మొత్తం తరగతి గది ప్రక్రియలను మెరుగుపరచడం కొరకు అసెస్ మెంట్ డేటాను ఉపయోగించడం. క్లాసికల్ టెస్ట్ థియరీ మరియు ఐటమ్ రెస్పాన్స్ థియరీని ఉపయోగించి డేటాను అర్థం చేసుకోవడం మరియు మదింపు నాణ్యత గురించి అంచనాలను గీయడంపై ప్రత్యేకంగా పెద్ద–స్థాయి మదింపులను రూపొందించండి.ఈ ప్రోగ్రామ్ కొరకు అప్లై చేయడానికి మరియు ప్రోగ్రామ్ కంటెంట్, అర్హత మరియు ఫీజులకు సంబంధించిన మరిన్ని వివరాల కొరకు, దయచేసి మా వెబ్ సైట్ ని సందర్శించండి

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన పథకానికి లక్ష విరాళం



**గుడివాడ,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక) ;** పట్టణం లో పాటిమీద వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించబడే అన్నదాన కార్యక్రమమునకు జర్నలిస్ట్ శ్రీ వీర్ల శ్రీరామ్ యాదవ్, సీతామహాలక్ష్మి దంపతుల కుమారుడు చి. బాల సాయి సుబ్రహ్మణ్యం 1,02,100/–అక్షరాలా ఒక లక్ష రెండు వేల ఒక వంద రూపాయల హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ చెక్కును ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు కి అందజేయడం జరిగినది. విరాళా దాతల కు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రం మరియు స్వామివారి ప్రతిమ మరియు ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వారు మాట్లాడుతూ శ్రీ స్వామివారి దేవస్థానం నందు తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు అన్నదాన వితరణ చేయు నిమిత్తం దాతల యొక్క సహాయ సహకారములు గొప్పవి అని విరాళ దాతలను ప్రత్యేకంగా అభినందించారు. సదరు సొమ్మును శ్రీ స్వామివారి దేవస్థానం యొక్క అకౌంట్ పేరున ఫిక్స్ డిపాజిట్ చేయబడునని తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ కేసులను త్వరితగతిన ఎఫ్ఐఆర్ చెయ్యండి

### మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు




**తోట్లవల్లూరు, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) ;** ఎస్సీ,ఎస్టీ కేసులను త్వరితగతిన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు అన్నారు.ఈ మేరకు సోమవారం తోట్లవల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ అర్జున్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితులకు పోలీస్ శాఖ పై నమ్మకం కలిగించాలని, అలాగే మండలంలో గంజాయిని పూర్తిగా అరికట్టాలని ఈ విషయంపై ప్రత్యేక శర్ద చూపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాలమహానాడు నాయకులు,సరిహద్దు ఆంథోని, చింతపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి



**అద్దంకి, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని మెయిన్ బజార్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రని ఘనంగా సన్మానించారు మంత్రి రవికు మార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీకి అభినందనలు తెలిపారు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ మరియు క్రిమి లేయర్‌కు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ఏర్పాటు



**గుంటూరు, అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు ఏసీ కాలేజీలో సోమవారం ఎస్సీ వర్గీకరణ మరియు క్రిమి లేయర్ కు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ కి రాష్ట్ర నలుమూలల నుండి హాజరవుతున్న మాల నాయకులందరికీ సాదర స్వాగతం పలుకుతున్నామని మాల సం ఘాల జేఏసీ పేర్కొంది. మాల సంఘాల జేఏసీ చైర్మన్ గా ఉప్పులేటి దేవిశ్రీ ప్రసాద్ రిటైర్డ్ ఐఆర్ఎస్, పండు అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, అన్నవరపు కిషోర్ కన్వీనర్ గా , నల్లపు. నీలాంబరం గుంటూరు నగర అధ్యక్షులు గా, గోళ.అరుణ్ కుమార్ కన్వీనర్ గా , తిర్రే రవి దేవ కన్వీనర్ గా, డి శ్రీకర్ కన్వీనర్ గా మరియు మాల సంఘాల జేఏసీ కార్యవర్గ కమిటీ నియమించినట్లు మాల సంఘాల జేఏసీ పేర్కొంది.నవంబర్ 26 రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలని తలంచామనీ రిజర్వేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటి వాటిని నిర్వీర్యం చేసెందుకు చేసే ప్రయత్నాన్ని తిప్పుకొట్టాలనే ఉద్దేశంతో మేమంతా ఇక్కడ సమావేశం అయ్యాము, అలాగే బహిరంగ సభను విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. 2004లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేశారని మోడీ ప్రభుత్వం లోఈ తీర్పు వచ్చిందని మేము భావిస్తున్నము. మాల మరియు ఉప కులాలకు ఎలాంటి నష్టం వాటిల్లిన మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని మాల సంఘాలు జేఏసీ తరఫున మేము హెచ్చరిస్తున్నామనీ మాల సంఘాల జేఏసీ తెలిపింది.

## ప్రజల నుండి ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ



**తెనాలి అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక) :** వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు.సోమవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో 56 అర్జీలు వివిధ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని,మున్సిపాలిటీ , రెవెన్యూ , పోలీసు శాఖలకు సంబంధించి 36 ఫిర్యాదులు అలాగే పెన్షన్లు , వ్యవసాయ రంగాలకు సంబంధించి ఇటీవల కురిసిన వర్షాలు వరదలకు సంబంధించి ఫిర్యాదులు అందడం జరిగిందన్నారు.

## జిల్లాలో అవసరం మేరకు ఇసుక అందుబాటులో ఉంది

### ప్రజలు ఎవరు దళారులను నమ్మవద్దు : జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ



**తెనాలి అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో అవసరం మేరకు ఇసుక అందుబాటులో ఉందని ప్రజలు ఎవరు దళారులను నమ్మి అధిక ధరకు ఇసుకను కొనుగోలు చేయవద్దని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పేర్కొన్నారు. సోమవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉచిత ఇసుక విధానంపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహాలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక విధానంపై ప్రజలకు, కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు చాలా అపోహలు వున్నాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జులై 8 వ తేది నుండి ఇసుక పంపిణీ మొదలు పెట్టడం జరిగిందన్నారు. కొల్లిపర మండలం నుండి రెండు పాయింట్ల ద్వారా తాడేపల్లి మండలం నుండి ఒక పాయింట్ అలాగే తుళ్ళూరు మండలంలో రెండు పాయింట్ల నుండి ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ పాయింట్లలో ఇసుక అయిపోయిన తరువాత తుళ్ళూరు మండలంలోని తాళ్లాయపాలెం , లింగాయపాలెం స్టాక్ యార్డు నుండి ఇసుకను వినియోగదారులకు అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా లింగాయపాలెం స్టాక్ యార్డులో వున్న ఇసుక నీటిలో కొట్టుకొని పోవడం వలన ఈ స్టాక్ యార్డు ను మూసి వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాళ్లాయపాలెం స్టాక్ యార్డు నుండి రెగ్యులర్ గా అమ్మకాలు చేయడం జరుగుతున్నదన్నారు. ఆన్లైన్ పోర్టల్ లో ఇసుక బుక్ చేసుకున్న వారికి అందించడం జరుగుతున్నదని రోజుకు 3500 టన్నుల ఇసుక పంపిణీ చేస్తున్నామన్నారు. రానున్న వారం రోజులకు శాండ్ మేనేజ్ మెంట్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అవసరమైనంత మేరకు అందుబాటులో వుందని తాళ్లాయపాలెం స్టాక్ యార్డ్ ను మరో వారంలో మూసివేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొల్లిపర లో మూడు పాయింట్లు, బొమ్మువానిపాలెంలో రెండు పాయింట్ , మున్నంగి , గుండిమెడ లలో ఒక పాయింట్లలో ఓపెన్ రీచ్ లు గుర్తించడం జరిగిందన్నారు. వీటికి పర్యావరణ అనుమతులు ఇప్పటికే ఉన్నాయని వీటి నుండి మాన్యువల్ గా ఇసుక త్రవ్వడానికి అనుమతి ఉందన్నారు. ఈ ఇసుక రీచ్ ల నుండి అక్టోబర్ 16 వ తేది నుండి ఇసుక అందించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 16 వ తేది నాటికి పోచ్ బోర్డు , స్టాక్ యార్డు నుండి మాన్యువల్ గా ఇసుక త్రవ్వి లోడ్ చేయడానికి సంబంధించి ఏజెన్సీ ఫైనలైజేషన్ తదితర అంశాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. ఈ నెల 16 నుండి కొల్లిపర లో మూడు పాయింట్లు , బొమ్మువానిపాలెంలో రెండు పాయింట్ , మున్నంగి , గుండిమెడ ఇసుక రీచ్ లలో ఇసుక అందుబాటులో వుంచడం జరుగుతుందన్నారు. ఈ ఇసుక పాయింట్లలో సుమారు 2,92,245 మెట్రిక్ టన్నుల ఇసుక గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో నెలకు సుమారు 90 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం అని , మరో మూడు నెలలకు సరిపడ ఇసుక అందుబాటులో వుందన్నారు. జిల్లా మైనింగ్ శాఖ , ఇతర ప్రభుత్వ శాఖలు ఇసుక రీచ్ లను గుర్తించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం ప్రజలకు అవసరమైన ఇసుకను అందుబాటులో వుంచడానికి నిరంతరం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టా భూముల్లో వున్న ఇసుకను తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించి ఆన్లైన్ ప్రక్రియ త్వరలో రానున్నదన్నారు. ఏవరైతే పట్టా భూములు డీ కాస్టింగ్ చేయడానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటారో వాటిని డి ఎల్ ఎస్ సి ద్వారా వెరిఫికేషన్ చేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక కావలసిన వారు %ఖఅ.ఖజా.స్త్రశీజ.అఅ% పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని , సొంత వాహనం కలిగిన వారికి ఇసుక స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, ఆ స్లాట్ లోకి వెళ్ళి ఇసుక తెచ్చుకోవాలన్నారు. సొంత వాహనం లేని వారికి ప్రభుత్వం వాహనం సమకూర్చుతుందని , వారు ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు చెల్లించాల్సి వుంటుందని , ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు చెల్లించి ఇసుకను తీసుకొని వెళ్లవలసి వుంటుందన్నారు. ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా సచివాలయ సిబ్బంది మరియు థర్డ్ పార్టీ ఇసుక డెలివరీ పై పోస్ట్ వెరిఫికేషన్ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటీవల ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు , లారీలను సీజ్ చేసి 80 వేలు జరిమానా విధించడం జరిగిందని , ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తున్నదని ప్రజలేవరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అక్రమణ రవాణా , అమ్మకాలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు.జిల్లా కలక్టరేట్ లో టోల్ ఫ్రీ నెం 0863 –2234201 కు గాని ఫిర్యాదు చేయవచ్చని , రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇసుక పంపిణీలో వినియోగదారుల సందేహాల నివృత్తికి జిలా స్థాయిలో ఆరుగురు సభ్యులతో కూడిన ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ వుందని , ఇసుక అక్రమణ రవాణాపై ఈ కమిటీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల కొకమారు నియోజకవర్గ స్థాయి , డివిజన్ స్థాయిలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత నెలలో పిజిఆర్ఎస్ మంగళగిరి లో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేడు తెనాలి లో పీజీఆర్ఎస్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రావడానికి ఇబ్బందిగా వుంటుందని భావించే జిల్లా కలెక్టర్ సూచన మేరకు మండల, డివిజన్ స్థాయిలలో ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ లో భూ వివాదాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం భవిష్యత్తులో కూడా నెల కొకసారి జిల్లా హెడ్ క్వార్టర్ వెలుపల పీజీఆర్ఎస్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పుంగనూరు ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.. చిన్నారి అశ్వియ అంజూమ్ హత్య నేపథ్యంలో.. ఈ నెల 9వ తేదీన అశ్వియ అంజూమ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించేందుకు పుంగనూరు పర్యటనకు వైఎస్ జగన్ సిద్ధమ య్యారు.. అయితే, జగన్ పర్యటన రద్దు చేసుకున్నట్టు పెద్దిరెడ్డి వెల్లడించారు. చిన్నారి మృతి అందరినీ కలచి వేసిందన్న ఆయ న.. కర్నూలులో లాగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే జగన్ పుంగనూరు రావాలనుకున్నారు.. అయితే, వైఎస్ జగన్ పర్యటన అనగానే హడావిడిగా ముగ్గురు మంత్రులు పుంగనూరులో పర్యటించారు.. పోలీసులు కూడా ముగ్గురు దోషు లను అరెస్టు చూపించారని.. వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం.. ఈ నేపథ్యం లోనే పుంగనూరు పర్యటనను వైఎస్ జగన్ రద్దు చేసుకున్నట్టు వెల్లడించారు.. ఇక, ఇదే శ్రద్ధ కర్నూలు ఘటన జరిగినప్పుడు చూపించి ఉంటే ఆ అమ్మాయి ఆచూకీ లభించేది అన్నారు పెద్దిరెడ్డి.. మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటిస్తే ఇక రాష్ట్రంలో చర్చ మొదలవుతుందని పుంగనూరు ఘట నపై ప్రభుత్వం వేగంగా స్పందించింది.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి అని ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ప్రభుత్వమే దాడులకు ప్రేరేపిస్తుంద న్నారు.. ఇవన్నీ పక్కన బెట్టి ప్రజలు సంక్షేమం అందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. కాగా, చిత్తూరు జిల్లా పుంగనూరులో గత నెల 29వ తేదీన మైనర్ బాలిక అదృశ్యం కేసు కలకలం సృష్టించింది.. రెండు రోజుల పాటు బాలిక కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది.. చివరికి ఈ నెల 2న పుంగ నూరులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో బాలిక మృతదేహం బయటపడింది. కానీ, పోలీసులు విచారణలో జాప్యం చేస్తూ వచ్చారని.. ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి.. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పుంగనూరు పర్యటనకు సిద్ధం కావడం.. మరోవైపు.. నిందితులను అరెస్ట్ చేయడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

# అన్ని రంగాల్లో అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్



వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశర చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అద్దు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈసందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టుబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. వీరిద్దరూ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

# దడ పుట్టిస్తున్న ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యంగా టమాటా కొండెక్కి కూర్చుంది. మార్కెట్‌లో టమాటా ధర రూ.100 పలుకుంది. హోల్‌సేల్ మార్కెట్లు, మండీలలో టమాటా రూ.80 నుంచి రూ.90 వరకు ఉంది. ఇక, ఉల్లిగడ్డ ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో ఉల్లి ధర రూ.80కి చేరింది. అలాగే, కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పు న మార్కెట్లలో విక్రయిస్తున్నారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతోనే ధరలు పెరిగాయని వ్యాపా రులు చెబుతున్నారు. సామాన్య ప్రజలు మాత్రం..కూరగాయల ధరలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ప్రభావంతో టమాట ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30 పలికిన ధర ఇప్పుడు రూ.100కు చేరువ వుతోంది. ప్రస్తుతం రైతుబజార్లు, హోల్‌సేల్‌లో కిలో టమాట ధర రూ.60-80 ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.100కు చేరువైంది. డిమా ండ్‌కు సరిపడా టమాట రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాట పంట దెబ్బతిందని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు. సాధారణంగా ఈ సమయంలో టమాట ధరలు తగ్గి.. వేసవిలో పెరుగుతాయి. వర్ష ప్రభావంతో ప్రస్తుతం ధరలు పెరిగాయని, కొత్త పంట చేతికొచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఉల్లి ధర సైతం భారీగా పెరిగింది. రైతుబజార్లలో కిలో రూ.50 చొప్పున విక్రయిస్తుండగా.. రిటైల్, ఇతర మార్కెట్లలో రూ.60-70కి తగ్గడం లేదు. రిటైల్‌మార్కెట్లలో కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున విక్రయిస్తున్నారు.

# కౌలు రైతులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. కౌలురైతుల చట్టంపై 5 జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు. 1956 లోనే కౌలురైతుల చట్టాన్ని తీసుకొచ్చారని, అయితే, 2011లో చట్టంలో చేసిన మార్పుల కారణంగా సమస్యలు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో కౌలురైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. రైతులు, కౌలుదారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రాంతీయ సదస్సుల ద్వారా అభిప్రాయాలు తీసుకొని చట్టం రూపకల్పన చేశాం. తొలి ప్రాంతీయ సదస్సు గుంటూరులో నిర్వహించాం. అందరికీ ఆమోదయోగ్యమైన కౌలు చట్టం అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీ అమలు

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో మంత్రి లోకేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతాల్లో ఎలాంటి ఆదాయం లేని ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉందని బ్రాహ్మణులు పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు. వారికి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప నైవేద్య సాయం రూ.10 వేలకు పెంచినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని 5400 చిన్న ఆలయాల్లో ఎటువంటి ఆటంకం లేకుండా భగవంతుడి సేవకు ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం తమదని నారా లోకేష్ వెల్లడించారు. కాగా.. యువగళం పాదయాత్ర ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగింది. లోకేశ్ 226 రోజులపాటు 3,132 కిలోమీటర్లు నడిచారు. 11 ఉమ్మడి జిల్లాల పరిధిలోని 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 232 మండలాలు/మునిసిపాలిటీలు, 2,028 గ్రామాల మీదుగా యాత్ర సాగించారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాల్లేక నిరాశా, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు.. ఇంటి నుంచి బయటకు వెళ్తే క్షేమంగా తిరిగి వస్తామనే గ్యారెంటీ లేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు మరోవైపు.. అడ్డగోలు ధరల బాదుడుతో బతుకు భారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు తానున్నాను అని నారా లోకేష్ ధైర్యం ఇచ్చారు. మొత్తంగా లోకేష్ 70 బహి రంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, ఎనిమిది రచ్చబండలు నిర్వహించి ప్రజా సమస్య లను తెలుసుకున్నారు. ప్రజల నుంచి 4,353 వినతిపత్రాలు అందుకున్నారు. వివిధ సామాజికవర్గాలు, వృత్తులవారు నేరుగా లోకేశ్‌ను కలుసుకుని కష్టాలు చెప్పుకున్నారు. సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలతో నారా లోకేష్ మమేకమయ్యారు.

# ఎపిలో పరిణామాలను మోదీకి వివరించా..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న అమరావతికి ప్రపంచ బ్యాంకు రుణం, పోలవరం జాతీయ ప్రాజెక్టుకు సాయం, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేసే ప్రతిపాదనపై ప్రధాని మోడీతో చంద్రబాబు చర్చించారు. ప్రపంచ బ్యాంక్ రుణంపై సూత్రప్రాయంగా ఆమోదం లభించిన నేపథ్యంలో కేంద్రం వైపు నుంచి తీసుకోవాల్సిన ఇతర చర్యలపై చంద్రబాబు చర్చించారు. అలాగే పోలవరం ప్రాజెక్టుకు తాజాగా ప్రతిపాదించిన రీయింబర్స్ మెంట్ మొత్తం విడుదలపైనా చర్చలు జరిగాయని తెలుస్తోంది.దీంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కాకుండా సెయిల్ లో విలీనం చేసేందుకు వచ్చిన ప్రతిపాదనల్ని ఆమోదించేలా చంద్రబాబు ప్రధాని మోడీని కోరినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో కేంద్రం ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మరోవైపు రాష్ట్రంలో ఇన్ ఫ్రా ప్రాజెక్టులకు కావాల్సిన సాయంపైనా చంద్రబాబు ప్రధాని మోడీ ముందు ప్రతిపాదనలు పెట్టినట్లు తెలుస్తోంది. వీటిపై ఇతర కేంద్రమంత్రులతో మాట్లాడాలని ప్రధాని మోడీ సూచించినట్లు సమాచారం.అనంతరం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు. భేటీ తర్వాత చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ మౌలికసదుపాయాల ప్రాజెక్టుల్లో రైల్వే శాఖ రూ. 73,743 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఏపీలో హౌరా-చెన్నై మధ్య 4 లైన్, 73 స్టేషన్ల ఆధునికీకరణ జరుగుతుంది. మరిన్ని లోకల్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుంది.డిసెంబరు నాటికి విశాఖ కొత్త రైల్వే జోన్‌ను శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. విశాఖ రైల్వే జోన్ హామీ నెరవేర్చిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్కు ధన్యవాదాలు తెలిపాను. ఆంధ్రప్రదేశ్లో లాజిస్టికల్, కమ్యూటర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి భారతీయ రైల్వేతో భాగస్వామ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది" అని చంద్రబాబు 'ఎక్స్'లో వెల్లడించారు. రేపు కూడా చంద్రబాబు ఢిల్లీలోనే ఉండి పలువురు కేంద్రమంత్రులతో భేటీ అవుతారు.

# ఫలితాలపై ఉత్కంఠ..

**న్యూఢిల్లీ,అక్టోబరు 7 :** జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది. మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల పక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదికూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి. లేకుంటే రాష్ట్రంలో హంగ్ ప్రభుత్వం కొలువు తీరే అవకాశముందని పేర్కొంది.ఇక హర్యానాలో సైతం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో అంటే.. అక్టోబర్ 5న జరిగాయి. ఈ ఎన్నికల్లో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదయింది. గతంలో హర్యానాలో వరుసగా జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. అయితే ఈ సారి ఎగ్జిట్ పోల్స్ మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుందని స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ.. అదే జరిగితే మాత్రం రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంటామని బీజేపీ అగ్రనేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరి హర్యానా ఓటరు ఎవరి పట్టం కట్టేది.. బీజేపీకా? లేకుంటే కాంగ్రెస్ పార్టీకా? అనేది మంగళవారం సాయంత్రం నాటికి తెలిపోనుందన్నది సుస్పష్టం. ఈ ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు నగరా మోగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశముందని సమాచారం.

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

**మంగళగిరి,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పర్యావరణాన్ని పరిరక్షించి, జీవవైవిధ్యాన్ని కాపాడినప్పుడే 'వసుధైక కుటుంబం' అనే పేరు సార్థక మవుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవాల ముగింపు సభకు ఆయన హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన జంతువుల బొమ్మలను ఆసక్తిగా తిలకించారు. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం రూపొందించిన మెరైన్ ఫానా యాప్‌ను పవన్ ప్రారంభించారు. కింగ్ కోబ్రాల సంరక్షణ బ్రోచర్‌ని ఆయన ఆవిష్కరించారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజయం సాధించిన వారికి పవన్ బహుమతులు ప్రదానం చేశారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే ప్రజలంతా ప్లాస్టిక్‌ని నిర్మూలించాలన్నారు. అది ఇంటి నుంచే ప్రారంభం కావాలని పవన్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..

(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణకు సంబంధించిన వివరాలను ఖట్టర్‌కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఖట్టర్‌తో భేటీకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన తెలంగాణకు వరద సహయం పెంచి త్వరగా అందించాలని రేవంత్ అమిత్ షాను కోరారు. దీంతో పాటు సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర న ష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30న నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు.

# ఎపిలో మద్యం టెండర్లకు స్పందన కరువు

(మొదటిపేజీ తరువాయి)

సీఎంగా ఉన్నప్పుడు అంతా జే బ్రాండ్లను దింపి ప్రజల ఆరోగ్యాలను నాశనం చేశారని.. ప్రభుత్వం గుప్పిట్లోనే అన్ని పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వచ్చారు. దానికి తగ్గట్లుగానే టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే మద్యం విధానాన్ని మార్చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకారం కొత్త పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు రెండేళ్ల పాటు కేటాయించేందుకు అప్లికేషన్లు ఆహ్వానించారు. అయితే ఈ దుకాణాల కోసం పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయాలంటే రెండు లక్షల రుపాయలు పెట్టి అప్లికేషన్ కొనాలి. అది నాన్ రిఫండబుల్.అంటే లాటరీలో మద్యం దుకాణం వచ్చినా రాకపోయినా ఆ మొత్తం ప్రభుత్వానికే చెందుతుంది. తెలంగాణలో ఎన్నికలకు ముందు అక్కడి ప్రభుత్వం ఇలాగే దుకాణాల కోసం అప్లికేషన్లు ఆహ్వానిస్తే రెండు వేల కోటకుపైగా వచ్చాయి. ఏపీలోనూ అలాగే వస్తాయని అనుకున్నారు. కానీ చివరి తేదీ సమీపస్తున్నా పెద్దగా స్పందన కనిపించడం లేదు. ఇప్పటి వరకూ అప్లికేషన్ల ఫీజుగా రెండు వందల కోట్ల వరకే వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఏరియాలో మద్యం దుకాణం కోసం మూడు అప్లికేషన్లు వస్తే మూడింటిలోనూ లాటరీ తీసి ఒకరికి ఇస్తారు. ఇక్కడే వ్యాపారులు అతి తెలివి చూపిస్తున్నారని.. అప్లికేషన్లు తమ ఏరియాలో ఎవరు కొనుగోలు చేస్తారో వారికి ముందుగానే ఆఫర్లు ఇస్తున్నారని చెబుతున్నారు. ఓ ముగ్గురు మాత్రం.. తమలో ఎవరికి వచ్చినా సరే ముగ్గురు పార్టనర్లుగా ఉండి మద్యం దుకాణం నడిపించు కోవచ్చన్న ఒప్పంతో రింగ్ అయి ఆ ముగ్గురే దరఖాస్తులు పెడుతున్నారు. ఇతరులు మాత్రం మధ్యలోనే వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ వ్యాపారుల్లో టీడీపీ నేతలు, వారి అనుచరులు ఎక్కువగా ఉన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణం అయితే.. భారీగా ఆదాయం వస్తుంది కాబట్టి.. చాలా కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు వాటిని దక్కించుకునేందుకు అధికార దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాలకు అప్లికేషన్లు తక్కువగా వస్తూండటంతో తెర వెనుక ఏం జరిగిందన్నదనిపై ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నారు. అప్లికేషన్ పెట్టుకోవాలని అనుకంటున్న వారిని ఎవరైనా అడ్డుకున్నట్లుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని సంకేతాలు పంపుతున్నారు. అలాగే ఎవరూ రింగ్ కావొద్దని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని నేరుగానే చెబుతున్నారు. అయితే చాలా మంది ఎమ్మెల్యేలు ఈ దందాకు దూరంగా ఉన్నప్పటికీ.. కొంత మంది మాత్రం.. ఇదే అవకాశం అనుకని.. రింగ్ అయ్యేలా వ్యాపా రులను సిద్ధం చేస్తున్నరని చెబుతున్నారు.

# చెన్నై ఎయిర్ షో మరణాలు..

(మొదటిపేజీ తరువాయి)

ఆ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన చాలామంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డీఎంకే నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14-15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ, ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా.. ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడీఎంకే, భాజపా తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డీఎంకే ప్రభుత్వాన్ని నిందిస్తుంది' అని శరవణన్ స్పందించారు. ఈవిషయమై డీఎంకే ఎంపీ కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు.

# తప్పిన మరో రైలు ప్రమాదం..

(మొదటిపేజీ తరువాయి)

ట్రాక్‌పై ఎలాంటి ప్రమాదాలు జరగక్కుండా చర్యలు చేపట్టారు. ఇటీవలే తరుచుగా రైలు ప్రమాదాలు జరిపించేందుకు అనేక ప్రయత్నాలే జరుగుతున్నాయి. ఇదే తరహా ఘటన తాజాగా రాజస్థాన్ లోని బికనెర్‌లో వెలుగుచూసింది. కొందరు గుర్తుతెలియని దుండగులు రైలు పట్టాలపై ఫిష్‌ప్లేట్లు తొలగించడాన్ని స్థానికులు గుర్తించారు. దాంతో అక్కడే ఉన్న అధికారులకు ఆ సమాచారన్ని చేరవేశారు. దాంతో అధికారులు సకాలంలో రైల్వే ట్రాక్ దగ్గరికి వచ్చి పొంచి ఉన్న ప్రమాదం బారి నుంచి తప్పించారు. " బికనెర్ అర్బన్ ప్రాంతంలోని చౌకుంతి ఓవర్‌బ్రిడ్జి కింద నున్న రైల్వే ట్రాక్‌పై కొందరు గుర్తుతెలియని యువకులు ఫిష్ ప్లేట్లను తొలగిస్తుండగా స్థానికులు గమనించి గట్టిగా కేకలు వేయడంతో వారు పారిపోయినట్టు స్థానికులు వివరించారు.

# ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌కే పట్టం

(మొదటిపేజీ తరువాయి)

చేయనుందని ధీమా వ్యక్తం చేశారు. చిరకాలంగా కాంగ్రెస్ పార్టీ ఏ విధానాలకు కట్టుబడి ఉందో వాటిని ప్రజలు ఆమోదించనున్నారు. కొద్దికాలం వేరే వాళ్ల సిద్దాంతాలు, విధానాలు గెలిచినట్టు కనిపించ వచ్చు. అయితే దీర్ఘకాలంలో కాంగ్రెస్ పార్టీ విధానాలు, సిద్దాంతాలకు ప్రజామోదం ఉంటుంది. నా వాదనకు హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలే బలం చేకూరుస్తాయని ఆశిస్తున్నాను' అని చిదంబరం అన్నారు. చెన్నై ఎయిర్ షో సందర్భంగా తీవ్ర ఉష్ణోగ్రతలు, ఇతర మెడికల్ కండిషన్ల కారణంగా ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం దుర్దృష్ట కరమని చిదంబరం అన్నారు.

# తుదిదశకు 'మావో' తీవ్రవాదం

(మొదటిపేజీ తరువాయి)

విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగి పోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలు స్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు. హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. 2022లో తొలి సారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోద యిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు. మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామన్నారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రత బలగాలను త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే జార్ఖండ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మరోవైపు భవిష్యత్తులో వామపక్ష తీవ్రవాదం దేశానికి ముప్పుగా పరిణ మిస్తుందని కేంద్రంలోని మోదీ సర్కార్ భావిస్తుంది. ఆ క్రమంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో దశాబ్దాల క్రితం నేపాల్ నుంచి ఆంధప్రదేశ్ వరకు పశుపతి టూ తిరుపతి కారిడార్ ఏర్పాటు చేసేందుకు మావోయిస్టులు ఉపక్రమించారు.

# ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుదాం

## రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగంగా సోమవారం కలెక్టరేట్లో జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి, పలువురు శాసనసభ్యులు పాల్గొని జిల్లా అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో వారి అమూల్యమైన సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకుగాను రాబోయే ఐదేళ్లలో జిల్లా స్థూల ఉత్పత్తి 15 శాతం పెంచాలని లక్ష్యంతో జిల్లా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయడానికి ప్రజాప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో మంత్రి మా ట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్తో ముందుకెళుతున్నారని అన్నారు. గతంలో హైదరాబాదును ఐటీ కి చిరునామాగా మార్చిన విషయం మంత్రి గుర్తు చేశారు. స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ను వచ్చే నవంబర్ 1న ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి సంపద సృష్టి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలతో ఏపీని పేదరిక రహిత రాష్ట్రంగా చేయాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు వస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు ఏపీ ముఖ్యంగా మచిలీపట్నం నాంది కాబోతోందని, తద్వారా ప్రపంచ స్థాయి జిల్లాగా నిలబెట్టవచ్చు అన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. మరిన్ని కోర్సులు తేవాల్సిన అవసరం ఉందని, సాంఘిక సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను పైకి తేవాలన్నారు. వాతావరణ సమతుల్యం, చెట్ల పెంపకం, ఉన్న నీటి వనరులు ఉపయోగించుకోవడం, ఉప్పు నీరు చొచ్చుకు రాకుండా కట్టడి చర్యలు తీసుకోవాలన్నారు. హేచరీస్, ప్రాసెసింగ్ ప్లాంట్లు అభివృద్ధి చేయాలన్నారు. హంసలదీవి, ఘంటసాల, కూచిపూడి, మంగినపూడి బీచ్ వంటి ప్రాంతాలలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి మచిలీపట్నం పర్యటనలో డంపింగ్ యార్డ్ పరిశీలించి, 10 కోట్లతో చెత్త నుండి సంపద సాధించడానికి చర్యలు తీసుకోవడం జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ సోలార్ సిస్టం రెసిడెన్షియల్ గా ప్రోత్సహించాలని, వ్యవసాయ మోటార్లకు కూడా విద్యుత్ ఆదా కోసం సోలార్ సిస్టం అనుసరించాలని, ఓపెన్ డ్రైన్ నిర్వహణ సరిగా లేదని, ఉయ్యూరు కంకిపాడు ఏరియాలో మినుము దిగుబడి బాగుం దని, అయితే ఎల్లో మొజాయిక్ వైరస్ సోకుతోందని, నివారణ చర్యలు తీసుకోవాలని, దాల్వాకు అవకాశం ఇవ్వాలని రబీలో కూడా ధాన్యం కొనుగోలు చేయాలని ఈ ప్రాంత రైతుల కోరు తున్నట్లు తెలిపారు. పెనమలూరు ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు మాస్టర్ ప్లాన్ లో ఉన్న ప్రత్యామ్నాయ రహదా రులు అభివృద్ధి చేయాలని, ఇన్నర్ రింగ్, బైపాస్, ఓ ఆర్ ఆర్, ఇవన్నీ ఐదేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంతో ఉన్నా రని తెలిపారు. ఇండస్ట్రి యల్ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లా డుతూ నియోజ కవ ర్గంలో గ్రావెల్ ద్వారా రాయల్టీ ఎక్కువగా ఈ ప్రాంతం నుండి వస్తున్న దని, డిస్టిక్ మినరల్ ఫండ్ నిధులు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కేటాయించాలని అన్నారు. గతంలో అన్నపూర్ణగా పిలుచుకునే రాష్ట్రంలో బాగా పండే వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ గా కన్వర్ట్ అవుతున్నాయని అన్నారు. ఉత్తమ విద్యా సంస్థలు రావాల్సిన అవసరం ఉందని, బ్రహ్మ లింగయ్య చెరువు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, గన్నవరంలో మీటింగ్ హాల్ లేదని, గెస్ట్ హౌస్ లేదని, వాటిని ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణ వేగంగా జరగాలని, పోలీస్‌స్టేషన్ లు, ఫైర్ స్టేషన్లను ఆధునికరించాలని, మల్లవల్లి పారిశ్రామిక వాడలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని, దీని విస్తరణకు మరింత భూమి సేకరించాల్సిన అవసరం ఉందని, రాబోయే రోజుల్లో బెస్ట్ సెజ్ గా రూపొందుతుందన్నరు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ తోట్ల వల్లూరు మండలంలో లంక గ్రామాల్లో వాణిజ్య పంటలు బాగా పండుతాయని, రైతులను ప్రోత్సహించాలని, పాముల్లంక వంతెన నిర్మించాలని, పామర్రు నియోజకవర్గంలో మెరైన్ ఫుడ్ ఎక్స్పోర్ట్స్ పరిశ్రమలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, బెల్ కంపెనీ రావడంతో ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ కారిడారుగా అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ ఐటి హబ్ ప్రమోట్ చేయాలని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ప్రైవేట్ రంగంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రానున్నదని, సత్వర అనుమతులు ఇవ్వాలని, ఎస్సీ, బీసీ సబ్ ప్లాన్ నిధులతో నిరుద్యోగ యువత ఉపాధి కల్పించాలని, వేస్ట్ టు ఆర్ట్ కళాఖండాలు ఆన్లైన్లో విక్రయాలు జరిపితే ఈరంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం ఆక్వారంగాల ఆధారిత నియోజకవర్గం అని, టైలండ్ కావున సాగునీరు సరిగా అందని ప్రాంతమని, ఇరిగేషన్ కాలువలు తవ్వించి గట్లను పటిష్టం చేయాలని, డ్రైన్స్ పూడికతీత చేపట్టి, పొలాల ముంపు నివారణ చేయాలని, ఆక్వా రంగానికి కరెంటు సబ్సిడీ అందించాలని, లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని, చేనేత కార్మికులకు వర్షాలకు నీట మునిగే మగ్గాలకు పరిష్కారం చూపాలని, చిన్న గొల్లపాలెంలో పర్యాటకం అభివృద్ధి చేయాలని, పాంద్రాక పీహెచ్సీలో వైద్య సిబ్బందిని నియమిం చాలని, పేడనలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి వేస్ట్ మేనేజ్మెంట్ చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో చాలావరకు పాఠశాలలకు భవనాలు లేవని, నిర్మించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, డ్రామా పిడి ఎన్నవి శివప్రసాద్, సిపిఓ గణేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేపట్టిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**అమరావతి మండలంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో 200 పైగా ప్రజా వినతులు.**

**తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి విన్నవించుకున్న ప్రజలు**

**ప్రజల కళల్లో ఆనందం చూడడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**





**పెదకూరపాడు, సెప్టెంబర్ 7 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల గత ఐదేళ్లుగా సమస్యల పరిష్కారం కాకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో తెలియని సందిగ్ధంలో ఉండిపోయారు కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కి చెప్పుకుంటే సమస్యలు తీరిపోతాయి అన్న నమ్మకంతో గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయానికి వస్తుండడంతో నియోజకవర్గ నలుమూలల నుండి గుంటూరు రావడం సమస్యగా ఉంటుందని వినతినమైన ఆలోచనతో మండలానికి నెలలో ఒకరోజు ప్రజా దర్బార్ నిర్వహించాలని నిర్ణయం తీసుకొని నేడు అమరావతి మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించారు వందలాది సంఖ్యలో వారి సమస్యలను ఎన్నమించుకోవడానికి వచ్చి వినతి పత్రాలను ఎమ్మెల్యే భాష్యం ప్రాణికి అందించి ఒక్కొక్కరు వారి సమస్యలను వివరించుకున్నారు సమస్య బట్టి సంబంధిత అధికారులకు త్వరిగతంగా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు సోమవారం ప్రజాదర్బార్ కు 200 కు పైగా వినతి పత్రాలు రావడం జరిగింది మీ సమస్యలన్నీ త్వరలో పరిష్కారం అవుతాయని వారికి హామీ ఇచ్చారు. సమస్యలను నిర్మించుకోవడానికి పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతి ఒక్కరికి సమస్యలు వినడానికి తగినంత సమయం ఇవ్వడంతో ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు ఇలాంటి ప్రజానాయకుడు మనందరి మధ్య ఉండటం మనలో ఒకరిగా మన సమస్యలను వినడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి నాయకుడు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు అండగా ఉంటే ఎటువంటి సమస్యలు నియోజకవర్గ ప్రజలకు ఎదురవు అని వారు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అన్ని విభాగాల ప్రభుత్వ శాఖ అధికారులు.

# ప్రజల సంక్షేమం ఉద్యోగుల అభివృద్ధి, కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది**

**టిడిపి రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్**



**మచిలీపట్నం, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్. వీఆర్వో కొండపల్లి రామానుజరావును ఘనంగా సత్కరించి, అభినందించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పని చేస్తోందన్నారు. ఉద్యోగులు ప్రతినిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాల్సిన బాధ్యత ఉద్యోగులపైఉందన్నారు. 45వ డివిజన్ లో వీఆర్వో కొండపల్లి రామానుజరావు నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించి, ప్రజా మన్ననలు పొంది ఉద్యోగరీత్యా బదిలీపై వెళుతున్నందున వారి సేవలను గుర్తించి, అభినందించడం జరుగుతోందన్నారు. ఉద్యోగులకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా, సచివాలయం సిబ్బంది, ఏ రామాంజనేయులు, పి .మౌనిక, వై .మాధవి, జే గంగాభవాని, పి. మానస, ఎం తేజస్వి, కె. రామ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రీ ఫౌండేషన్ సభ్యులు నీలపాల ఫణికు అరుదైన గౌరవం




**మచిలీపట్నం, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** మైత్రీ ఫౌండేషన్ గౌరవ సభ్యులు నీలపాల ఫణి కుమార్ కు అరుదైన గౌరవం లభించింది. ప్రఖ్యాత సేవ సంస్థ బహుజన సాహిత్య అకాడెమీ ఆధ్వర్యంలో తిరుపతి కేంద్రంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తమ సేవలకు గుర్తింపుగా కృష్ణా జిల్లా మైత్రి ఫౌండేషన్ గౌరవ సభ్యులు ఫణికుమార్ కి సేవారత్న అవార్డు లభించింది. వీరిని బి ఎస్ ఏ తరుపున సర్టిఫికెట్ మెమెంటో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫణి చేస్తున్న సేవలను సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ కొనియాడారు. భవిష్యత్తు లో మరెన్నో ప్రతిష్టాత్మకమైన గౌరవాలు పొందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫణి కి మైత్రి ఫౌండేషన్ కుటుంబంనుండి అభినందనలు తెలియపరుస్తూ మైత్రీ ఫౌండేషన్ కు లభించిన అరుదైన గౌరవం అని అధ్యక్షులు కేసాని వేణుకుమార్ అన్నారు.

# పెడనలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్ ఎల్ ఎ కాగిత



**పెడన ,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పెడనలో సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. పెడన పట్టణం మండలాల సంబంధించి ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పట్టణ ప్రజలు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో శాసనసభ్యునికి అందజేశారు. వ్యక్తిగత సమస్యలు గ్రామాల సమస్యలు అనేకం ఈ దర్బార్లో ప్రస్తావిం చారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగానే ప్రజల సమస్యల పరి ష్కారం కోసం వచ్చే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా దర్బార్ నిర్వహించామని కాగిత చెప్పారు. ఈసందర్భంగా ప్రజలు తరలి వచ్చి వినతి పత్రాలు అందించారు. అందరి సమస్యలు పరిష్కరి స్తానని కాగిత కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్



**పెదకూరపాడు, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామంలో నలజాల రవికుమార్ కుమారుడు మరియు కుమార్తె లుకు నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులును ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో ఆయన వెంట కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిక బాధ్యతలు స్వీకరించిన కె. మాధురి



**తిరువూరు ,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన కె. మాధురి గతంలో ఆర్డీవోగా పని చేసిన కె.మాధవి సాధారణ బదిలీపై అమలాపురం ఆర్డీవోగా వెళ్లినట్లు కార్యాలయ సిబ్బంది ద్వారా తెలిసింది.

# నిర్ణీత లక్ష్యాలను సమన్వయంతో పూర్తిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

## కృష్ణా జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వపరంగా నిర్ణీత లక్ష్యాలను సమన్వయంతో పూర్తిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదే శించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీకోసం కార్యక్రమం ముందు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది జిల్లా అధికారులు బదిలీపై కొత్తగా జిల్లాకు వచ్చారన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి వారి పరిధిలో ప్రతిరోజు లేదా రెండు రోజులకు ఒకసారి తప్పని సరిగా వారి కార్యకలాపాలను సమీక్షించుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వారి స్థాయిలో పరిష్కరించాలన్నారు. వారి స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రస్థాయిలో అక్కడి అధికారులు శాఖా పరంగా సమీక్షలు నిర్వహించినప్పుడు లక్ష్యాలు, సాధించినవి, వాటి లోటుపాట్లు ఏమైనా ఉంటే తగిన విధంగా సరి చేసుకోవాలన్నారు. పతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి వారి శాఖకు సంబంధించి అంశాల పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా అధికారుల వాట్స్అప్ గ్రూప్లో తాను సూచనలు పెట్టినప్పుడు వాటికి సంబంధించిన అధికారులు నేరుగా తనకు వాట్సాప్ గ్రూప్ లో సమాధానం పంపాలన్నారు. ఉద్యోగుల ఇంక్రిమెంట్లు, మెడికల్ రీయంబర్స్మెంట్లు, పదోన్నతులు వంటి సమస్యలను కూడా సంబంధిత జిల్లా అధికారి పరిష్కరించాలన్నారు. ప్రతి అధికారి వారి శాఖలో చేపట్టవలసిన పనులకు సంబంధించి కావాల్సిన సామాగ్రిని, అనుసరించిన పద్ధతులను, అందుకు అవసరమయ్యే వ్యక్తులను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి జిల్లా అధికారి వారి శాఖకు సంబంధించిన చెక్ లిస్టు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు కలిగి ఉండి వారు తెలియజేసే ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి వారంలో రెండు రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి శాఖ పరంగా వారి పరిధిలో ఏమి జరుగుతోంది, ఏ సమస్యలు ఉన్నాయి, అనే విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తనతో నేరుగా ఫోన్లో సంప్రదించవచ్చన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య ఏమైనా అంతర్గత సమస్యలు ఉంటే సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. కోర్టు కేసులకు సకాలంలో స్పందించి ఆఫిడవిట్లు వేయాలన్నారు. కేసు పడిన వెంటనే సూచనలు పంపించిన ఎడల దాన్ని దాన్ని తొలి దశలోనే అనుమతించకుండా ఆగిపోతాయన్నారు. కోర్టు చివరి ఉత్తర్వులు వచ్చినప్పుడు దానిని అమలు చేయడం గాని, అప్పీల్ చేయడం గాని ఏదో ఒకటి తప్పనిసరిగా చేయాలన్నారు. కోర్టు ఉత్తర్వుల ధిక్కరణకు పాల్పడితే కలెక్టర్ని బాధ్యులుగా చేస్తే సంబంధిత జిల్లా అధికారిని ఉపేక్షించేది లేదని వారికి షోకాస్ నోటీసు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, జడ్పీ సీఈవో కే కన్నమ నాయుడు, ద్వామా పీడీ శివప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ అధికారి ఎస్ వెంకట్రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, పౌరసరఫరాల డీఎం సృజన, ఆర్ అండ్ బి అధికారి లోకేష్ , జిల్లా రిజిస్ట్రార్ గోపాల కృష్ణమూర్తి, డిటిడబ్ల్యూ ఫణి ధూర్జటి, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసరావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీత భాయి, డీఎస్ఓ పార్వతి, డిఇఓ తాహెరా సుల్తానా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ మొక్కజొన్న విత్తనాలఫిర్యాదు పై క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటను పరిశీలించిన సైంటిస్ట్‌లు



**ఎ. కొండూరు, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలం ఎ. కొండూరు గ్రామానికి చెంది న కౌలు రైతులు నకిలీ మొక్కజొన్న విత్తనాల ఫిర్యాదుకుసంబంధించి క్షేత్రస్థాయిలో మొక్క జొన్న రెండు రకాల హైబ్రిడ్లను (కృపా-333) మరియు (తేజ-9) మొక్క జొన్న పంటను పరిశీలించుటకు సోమవారం లాంఫారం గుంటూరు నుండి డాక్టర్ సి వి చంద్రమోహన్ రెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్, అలాగే శ్రీమ తి జి ఏ దయానా గ్రేస్ సైంటిస్ట్ వచ్చి మొక్కజొన్న పంటను క్షేత్రసా యిలో పరిశీలి ంచారు. బాధిత రైతులు అక్కసాని రాఘవులు, అక్కసాని రంగారావు, అక్కసాని సుధారాణ లమొక్కజొన్న పొలాల్లో చిన్న చిన్న పిలకలు వేసిన మొక్క జొన్న ను పరిశీలించారు, నమూనాలు కూడా సేకరించారు. అలాగే ఏ.డి.ఏ. ఏ.ఎన్. వి. అనిత భాను, జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయం, ఏ.డి.ఏ. జి. కెనడి, తిరువూరు , ఏ.వో. షేక్. టిప్పుసుల్తాన్ మరియు ఆర్.యస్.కె. సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 7, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్ లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉద యం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శిం చుకుని పూజాదికాలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆకుల శ్రీనివాసకుమార్, ఆయన కుమారుడు డాక్టర్ రాజ్‌కుమార్, శ్రీశైలంలోని నగరాల అన్నసత్రం కమిటీ కార్యదర్శి కొరగంజి జగన్, ఆర్టీసీ ఎండి సీసీ బాలస్వామి దంపతులు అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, గౌరవాధ్యక్షు లు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారిని ప్రతినిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహా య కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంక ట్రావు, కార్యవర్గ సభ్యులు మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిల్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టినగర్ అమ్మవారిని దర్శించుకున్న ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 7, (ఆంధ్రపత్రిక) :** దసరా సందర్భంగా చిట్టినగర్‌లోని శ్రీమహాలక్ష్మి ఆలయంలో శ్రీలలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయ నకు ఆలయపాలకమండలి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందచేసారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతు దసరా ఉత్సవాలను ఆలయ కమిటీవారు చాలా చక్కగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని ప్రార్ధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ తనయుడు డాక్టర్ రాజ్‌కుమార్, ఆలయకమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కమిటీ ప్రముఖులు బెవర శ్రీనివాసరావు, పొట్నూరి దుర్గాప్రసాద్, బీసీ నాయకులు లింగిపిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామారావును పరామర్శించిన మంత్రి



**అద్దంకి, అక్టోబరు7( ఆంధ్రపత్రిక):** సోమవారం అద్దంకి పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎల్ఐసి ఏజెంట్ అయిన గట్టుపల్లి రామారావును పరామర్శించారు కొన్ని రోజుల క్రితం వారి అన్నయ్య వీర వసంతరావు అనారోగ్యం చేత మర ణించినారు వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు వారికి అండగా ఉంటామని మంత్రి రవికుమార్ తెలిపారు .

# 75త్యాల్లూరులో ఘనంగా శ్రీ చండీ హోమం





**పెదకూరపాడు, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పల్నాడు జిల్లా, పెదకూరపాడు మండలం, 75త్యాల్లూరులో సోమవారం శ్రీ చండీ హోమం నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో 5 వరోజు అమ్మవారిని శ్రీ చండీ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీ చండీ దేవికి 13 అనువాకాలతో హోమం నిర్వహించి పూర్ణాహుతి చేసారు. యాజ్ఞిక బ్రహ్మ సాయి సుబ్రహ్మణ్య రాఘవశర్మ,,బసవరాజు సుబ్రమణ్య శర్మ హోమం క్రతువు నిర్వహించారు. ఆలయ పూజారులు హనుమంతరావు శర్మ,హరినాధ శర్మ భక్తులకు చండీ విశిష్టతను వివరించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ శివసాయి ట్రస్టు సభ్యులు నిర్వహణలో అన్నప్రసాద వితరణ చేసారు.

## వరద బాధితులందరికీ న్యాయం చేయాలి: పోతిన మహేష్




విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 7, (ఆంధ్రపత్రిక) : బుడమేరు వరద విషయంలో చంద్రబాబు ప్రజలకు అన్యాయం చేసారని వైసీపీ రాష్ట్ర నాయకులు పోతిన మహేష్ ఘాటువిమర్శలు చేసారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతు బుడమేరు వరద విజయవాడ ప్రజలకు కన్నీళ్లు మిగిల్చితే, చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి వందలకోట్ల రూపాయలు మిగిల్చిందన్నారు. వరద బాధితులకు సరైన నష్ట పరిహారం ఇవ్వలేదని విమర్శించారు. నష్ట పరిహారం కోసం ప్రజలు రోడ్డెక్కితే పోలీసులచే లాఠీచార్జి చేయించారని, వరద సాయం మొత్తం ఏమైందని ప్రశ్నించారు. వరద ప్రాంతాల్లో మళ్లీ ఎన్యూమరేషన్ చేయించి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్‌చేసారు.

## కనపర్తి విమల పెద్దకర్మ కార్యక్రమంలో కూటమి ప్రముఖులు





**పెడన , అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** సోమవారం నాడు గూడూరు మండలం శారదాపేట గ్రామంలో కనపర్తి విమల పెద్దకర్మ లో టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరిలో మాజీ డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్, పెడన జడ్పిటిసి అర్జా నగేష్, టిడిపి మండల అధ్యక్షుడు చలపతి ప్రసాద్, సీరం ప్రసాద్, కాకర్లమూడి సర్పంచ్ కామేశ్వరరావు తదితర కూటమి నాయకులు ప్రముఖులు, పాల్గొని కనపర్తి విమల చిత్రపటానికి నివాళులర్పించారు.

## రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రిందరైతులకు శిక్షణా కార్యక్రమం

### ఉపసంచాలకులు ఎం. శివకుమారి



**పెదకూరపాడు, అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు గ్రామంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద జిల్లా వనరుల కేంద్రం, నరసరావుపేట, ఉపసంచాలకులు, ఎం. శివ కుమారి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులు కేవలం రసాయనిక ఎరువులే కాకుండా, జీవన ఎరువుల ద్వారా మొక్కలకు పోషకాలు అందించుటవలన చీడపీడలను తట్టుకునే శక్తిని పెంచుకుంటాయని, మాగాణి పైరులో పది రోజులలోపు మెట్ట పైరు లో 30 రోజులలోపు మాత్రమే కాంప్లెక్స్ ఎరువులను వాడాలని, తర్వాత అవసరం మేర సూటి ఎరువులైన యూరియా, పొటాష్ వాడాలని తెలియజేశారు. ఎండు తెగులు నివారణకు VAM 5 కేజీలు ఎకరానికి వేయాలని తెలియజేశారు. ప్రత్తిలో గులాబి రంగు పురుగు యాజమాన్యానికి వందరోజుల తర్వాత మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ వాడాలి అని తెలియజేశారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్. శేషుబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు , బి. జ్యోతి, పి. ధనలక్ష్మి, షేక్ హసన్ బాజీ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఒక జిల్లాకు వీఎం రంగా కృష్ణాజిల్లాగా పేరు పెట్టాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి ఆకుల శ్రీనివాస్ వినతి



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 7, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలోని 26 జిల్లాలను 30జిల్లాలుగా విభజిస్తా రని వార్తలు వినవస్తున్నందున ప్రస్తు ఎన్టీఆర్ జిల్లాకు వీఎంరంగా కృష్ణాజిల్లాగా పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ విజ్ఞప్తిచేసారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని తూర్పు కృష్ణా ప్రాంతానికి ఎన్టీఆర్ కృష్ణాజిల్లాగా, పశ్చిమ కృష్ణా ప్రాంతానికి వీఎం రంగా కృష్ణాజిల్లాగా పేర్లు పెట్టాలని కోరారు. గతంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేసిన స్వరీయ వంగవీటి మోహనరంగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు,ఉద్యమాలు చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలకు ఇళ్లపట్టాల కోసం ఆయన ఆమరణ దీక్ష చేపట్టారని, తన ప్రాణాలను సైతం ప్రజల కోసం అర్పించిన యోధుడని, వంగవీటి రంగా పేరును పశ్చిమ కృష్ణ ప్రాంతానికి పెట్టడం సముచితమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ కొండాలమ్మ అమ్మవారు



**వేమవరం గుడ్లవల్లేరు మండలం అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** సోమవారం కాశీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు కు సహస్రనామ కుంకుమార్చన, కుజ దోష పరిహారములకు, శ్రీఘ్ర వివాహములకు, కాత్యాయని మంత్ర హవనములు భక్తుల విజయ ప్రాప్తి, కాలా సర్ప దోష పరిహారం కాత్యాయని హోమం అత్యంత వైభవముగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో దేవస్థాన ప్రాంగణంలో జరిగిన భజన కార్యక్రమాన్ని తిలకించారు. శ్రీ అమ్మ వారి దర్శనార్ధం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక విచ్చేసారు. వారికి దేవస్థాన ఈవో ఆకుల కొండలరావు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణా జిల్లా రిజిష్టర్ వి వి ఎస్ ఆర్ ప్రసాద్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ గుడివాడ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు అమ్మవారి దర్శనానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశేషంగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారి దేవస్థానములో పూజా కార్యక్రమములలో పాల్గొని, భక్తి భజన కార్యక్రమములను తిలకించి శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మహా చండీ దేవిగా బంటుమిల్లి కనకదుర్గమ్మ



**బంటుమిల్లి ,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** 71 ఏళ్ల చరిత్రలో ఇంద్రకీలాద్రిపై మొదటి సరిగా.. సరికొత్త అలంకారంలో అమ్మ వారు దర్శనమిస్తున్నారు. ఈ అలంకారమే " మహా చండీ దేవి " అలంకారము. ఇంద్రకీలాద్రి కార్యక్రమాలకు అనుగుణంగా బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఇదే అలంకారములు వుంటాయి.. ఈ నేపథ్యంలో సోమవారం మహాచండీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. తిరుపతికి చెందిన డాక్టర్. శ్రీధరమల్లె ధనంజయ, ఫణి శ్రీ దంపతులు శ్రీ మహా చండీ అలంకారము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండ , ముండా అనే రాక్షసులను సంహరించడానికి ఆదిశక్తి చండిక అవతారం ఎత్తిం దనీ ఖండ పరశు (గండ్ర గొడ్డలి) అనే ఆయుధంతో వారి తలలు నరికి వేసింది. కలియుగంలో మానవులలో వున్న చెడ్డతనం తీవ్రతను తగ్గించడానికి దుష్టులను అంతంచేయడానికి అమ్మ వారి అవతారం నేడు చాల అవసరం అని పండితులు భావిస్తు న్నారు. చండీ దేవిని ఆవాహన చేయడం ద్వారా రాక్షస ప్రవృత్తి లో వుంటున్న మానవుల చెడు ఆలోచనలు, వారి దుష్ట ప్రవర్త నలను సంహరించేందుకు చండీ దేవి మళ్ళీ ఉద్భవిస్తుందని పండితుల అభిప్రాయం .దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి , మహాకాళీ, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణీగా శ్రీ మహాచండీ ఉద్భవించింది.. చండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువైఉన్నారు.. శ్రీ మహా చండీ అమ్మ వారిని ప్రార్ధిస్తే సర్వదేవతలను ప్రార్ధించినట్లేనని అంటున్నారు. అమ్మవారి అనుగ్రహం వలన విద్య, కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రువులు మారడం ఏ కోర్కెలకోసం అయితే ప్రార్ధిస్తామో అవి సత్వరమే నెరవేరతాయనేది విశ్వాసం.

## మరీదు శివరామ కృష్ణ కల సాకరమయ్యేలా?



**నూజివీడు అక్టోబర్ 7(ఆంధ్రపత్రిక ):** నాడు నూజివీడు నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాల్లోనే ఉంచాలి లేదా నూజివీడు ప్రత్యేక జిల్లా ఇవ్వాలని అలుపెరగని పోరాటం చేస్తుంటే ఏగతాళి చేశారు , విమర్శించారు,అవమానించారు ,హేళనగా మాట్లాడారు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నూజివీడు వచ్చిన సందర్భంలో నూజివీడు నియోజకవర్గం జిల్లాలో కలుపుతాము హామీ ఇస్తే కేరింతలు కొట్టారు. ఇప్పుడు ఏకంగా నూజివీడు జిల్లా చేస్తామని ప్రతిపాదన పెడితే ఆనందానికి అవధులు లేవులికానీ ఈ హామీలు , ప్రతిపాదనలు రావడం వెనుకలినూజివీడు సాధన సమితి (జేఏసీ ) జేఏసీ అధ్యక్షులు, నూజివీడు ఫైర్ బ్రాండ్, ప్రశ్నించే గొంతు మరీదు .శివరామకృష్ణ గారి పోరాటాలు ఉన్నాయన్న విషయం నూజివీడు ప్రజలందరికీ తెలుసు . ఒక పక్కన కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా మాస్కులు పెట్టుకుని నూజివీడు ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై రౌండ్ టేబుల్ సమావేశలు, సదస్సులు పెట్టి జేఏసీ ఏర్పాటు చేసి, నియోజవర్గంలో 78 గ్రామాల్లో జీబు యాత్ర నూజివీడు టౌన్ 32 వార్డుల్లో పాదయాత్ర పెట్టి లక్ష కరపత్రాలు, 25 వేల సంతకాలు, నూజివీడు ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై కళాకారుల పాటలు ద్వారా , నిరాహార దీక్షలు ,ధర్నాలు, విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా చేసి ఉద్యమాన్ని ఆనాడు సాధన సమితి జేఏసీ అధ్యక్షులుగా ఉన్న మరీదు .శివరామకృష్ణ గారు నడపడం జరిగింది. దీని కోసం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి విజయవాడ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వరకు జరిగిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది ఈ పోరాటానికి సీపీఐ, జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఐ (ఎంఎల్ )బీఎస్పీ, హెల్పింగ్ హ్యాండ్స్,విద్యార్థి, కార్మిక, కర్షక ,రైతు, కుల సంఘాలు జేఏసీలో ఉండి పోరాటాన్ని పోరాటాన్ని నడపడంలో కీలకపాత్ర వహించాయి. ఆనాటి పోరాటంలో వైఎస్ఆర్సిపి, సిపిఎం పార్టీలు కలిసి రాలేదు. వైఎస్ఆర్సిపి ఈ పోరాటంలో కలిసి రాకపోగా ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న శివరామకృష్ణ గారి మీద ఆనాటి ఎంఎల్ఏ ఉన్న ప్రతాప్ ఆప్పారావు గారు అనేక విమర్శలు చేస్తూ అవహేళన చేస్తూ మాట్లాడిన విషయం మనందరికీ తెలుసు. ఏ పోరాటమైన ముందు అవహేళనలతో ప్రారం భమై - అంతిమంగా విజయం సాధిస్తుంది అన్న విషయం చరిత్ర చెబుతున్న నిజం ఈరోజు కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నూజివీడు ఎన్టీఆర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చిన, నూజివీడు ప్రత్యేక జిల్లా కోసం ప్రతిపాదనలు పంపిన అది ఆనాటి జేఏసీ అధ్యక్షుడు మరీదు .శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగినటువంటి పోరాటాల ఫలితమే.

## పెడన పట్టణంలోని లే అవుట్‌లకు మౌలిక వసతులకు కృషి: కాగిత



**పెడన ,అక్టోబర్ 7 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని అన్ని లేఅవుట్ లలో మౌలిక వసతులు కల్పిస్తామని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని పల్లోటి స్కూల్ లేఅవుట్, పైడమ్మ టెంపుల్ పాత లేఅవుట్, పైడమ్మ టెంపుల్ కొత్త లేఅవుట్ లను సందర్శించి లబ్ది దారుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభు త్వం సెంటు భూమి ఇచ్చి,మౌళిక వసతుల పేరిట కోట్ల రూపాయలను దోచుకున్నారని,ఫలితంగా లబ్ధి దారులను నిలువన ముంచారని ఆరోపించారు. రాబోవు కాలంలో పట్టణంలోని అన్ని లేఔట్లలో మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పట్టణ తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు,హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గున్నారు.

# ఆత్మస్థైర్యమే ఆయుధం



**నూజివీడు, అక్టోబర్ 7(ఆంధ్రపత్రిక ):** అందుబాటులో వున్న అవకాశాలను వినియోగించుకొని ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా మలచుకొని వైకల్యాన్ని అధిగమించాలని ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్ మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ డా.వి.ఎన్. మస్తానయ్య అన్నారు. మండలములోని తోటపల్లి నందు గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలానికి చెందిన మాదు కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తోట రావులపాడుకు చెందిన దంతమాల మంగయ్య, ఇబ్రహీంపట్నం కు చెందిన నున్నావత్ కోటేశ్వరి లకు గాను ఆరు కృత్రిమ కాళ్ళను అయన చేతులమీదుగా అందచేశారు. అమెరికాలో నివాసముంటున్న స్వర్గీయ ఇమ్మడి రామకృష్ణ జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు ఈ కృత్రిమ కాళ్ళకు ఆర్థిక సహాయం అందించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీమాట్ ప్రొఫెసర్ డా. శారద, అధ్యాపకులు డా. ప్రసాద్, సి.ఎం.ఓ. టి.ఎస్.జి కన్సల్టెంట్ డా.ఎస్. లక్ష్మణ్, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సి. ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు మండల నూతన ఎంపీడీవోని సన్మానించిన కూటమి నేతలు



**కోడూరు,అక్టోబరు 7(ఆంధ్రపత్రిక):** కోడూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సుధా ప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో సన్మానించిన కోడూరు మండలం కూటమి నేతలు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆటుపాట్లను ఎదుర్కొని అయినా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసే ప్రయత్నం చేస్తున్నారు. కనుక మీరు కూడా మండల అభివృద్ధిలో భాగస్వామి అయి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రావు, బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి శంకరన్



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక)** పేదల పక్షపాతిగా పనిచేసిన ఎస్ ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. ఎస్ ఆర్ శంకరన్ 14వ వర్ధంతి కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నిజాయితీగా పనిచేసి ఎంచుకున్న లక్ష్యాలను చేరుకున్న గొప్ప వ్యక్తి ఎస్ ఆర్ శంకరన్ అని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఐటీడీఏ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల రూపకల్పన చేసిన మేధావిగా ఆయనను అభివర్ణించారు. త్యాగ నిరతితో పని చేసిన శంకరన్ కు అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రభుత్వ ఉద్యోగులు నడవాలని సూచించారు. పద్మభూషణ్ అవార్డును ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సున్నితంగా తిరస్కరించి పేదల పక్షపాతినంటూ తన ఔనత్యాన్ని ఆయన చాటుకున్నారని వివరించారు. పేద ప్రజలకు పనిచేయడం కొరకు పునరంకితం కావాలని ఆయన సూచించారు. బెటర్ ఫర్ బాపట్ల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తృత్వ పోటీలలో విజేతలైన ప్రీతిశ్రీ, కావ్యలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వరదల సమయంలో విశేషంగా సేవలందించిన కలెక్టర్ మురళి, జేసీ ప్రఖర్ జైన్ లను సంస్థ ప్రతినిధులు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు, బెటర్ ఫర్ బాపట్ల సంస్థ సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల ఎక్సైజ్ సి.ఐ
## గీతికకు సన్మానం



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక)** బాపట్ల ఎక్సైజ్ సి.ఐ పాలపర్తి గీతిక కు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గీతికను శాలువా ఓకే అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్లలో గత ప్రభుత్వ హయాంలో గంజాయి అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా అమ్మటం వలన హత్యలు, గొడవలు జరిగాయి. అంతే కాకుండా మా నాయకుడు చంద్రబాబు, బాపట్ల ఎంపీ టీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల ప్రాంతాన్ని గంజాయి రహిత ప్రాంతంగా చేస్తామని చెప్పారు. కాబట్టి రాత్రి వేళల్లో ఆర్ట్స్ కాలేజ్, రైలుపేట, కొత్త పాలెం ప్రాంతాలలో నైట్ బీట్స్, రౌండ్స్ వేయాలని కోరారు. అందుకు సి. ఐ గీతిక గంజాయి వంటి మత్తు పదార్థాలు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం మల్లికార్జున రెడ్డి, కోనేటి పోతురాజు పాల్గొన్నారు.

### రాష్ట్ర రచన పోటీల్లో విజేతలకు
## కలెక్టర్ అభినందన





**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక) :** భారతీయ వీర సేవకుడు, సామాజిక కార్యకర్త త్రిపుర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారతదేశంలో బందిత కార్మికులకును రద్దు చేసిన 1976 నాటి బౌండెడ్ లేబర్ నిర్మూలన చట్టం అమలుకు కృషి చేసిన ఎస్ ఆర్ శంకరన్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవను స్మరించుటకు బెటర్ బాపట్ల వారు డా.ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల యందు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందిన ఎమ్. ప్రీతిశ్రీ , ద్వితీయ బహుమతి పొందిన టి.కావ్య లకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి బహుమతి అందజేశారు. బహుమతి పొందిన విద్యార్థులను వారి కాలేజీ అసోసియేట్ డీన్ డా. ఎం సర్దార్ బేగ్ కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఖండించాలి



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక) ::** పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఖండించాలి అని బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి సీ.హెచ్. గంగయ్య అన్నారు. సోమవారం ప్రజా సంఘాలు ,వామ పక్షాల అధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇజ్రాయిల్ ఉగ్ర వాదుల పై దాడులు అనే పేరుతో గాజా లో పాఠశాలలు,వైద్యశాల లపై దాడులు చేస్తుందని పేర్కొన్నారు. అమాయక ప్రజలపై గత ఏడాదిగా ఇజ్రాయిల్ దాడులు చేస్తుందన్నారు. ఈ దాడుల్లో దాదాపు 50 వేల మంది అమాయకులు మృతి చెందినట్లు తెలిపారు. గల్ఫ్ పై అక్కడ దొరికే ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. అక్కడ ఉగ్ర వాదులు అన్నారు.... అనే నెపంతో జన వాసాల పై దాడులు చేయడం సామ్రాజ్య వాద పోకడగా ఉందన్నారు. ఐక్య రాజ్య సమితి యుద్ధం ఆపాలని చెప్పినా ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ కు వత్తాసు పలకడం హేయం అన్నారు. మన దేశ ప్రధాని మోడీ సైతం ఇజ్రాయిల్ కు మద్దతు తెలపడం సరికాదు అన్నారు. ఇరాన్ ,ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని అపాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశం కూడా ఆ దిశగా పని చేయాలన్నారు. యుద్ధాల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని రష్యా ఉక్రెఇన్ యుద్ధం ఇప్పటికే ఒక గుణపాఠంగా ఉందన్నారు. కావున యుద్ధాలకు స్వస్తి పలికి కలిగే నష్టాన్ని తగ్గించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్, తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతుల బ్యాంక్ విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక)** సహకార వ్యవస్థ పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలనే లక్ష్యంతో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ను స్థాపించడం జరిగిందని వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే బ్యాంకు మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు స్పష్టం చేశారు. సోమవారం బాపట్ల పట్టణంలో 54వ బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంగా సూర్యకాళి ఫంక్షన్ ప్లాజా నందు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఈ సభకు ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. సమాజంలో మార్పు రావాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 2025 మార్చి నాటికి తమ బ్యాంక్ 8,000 కోట్ల లక్ష్యంగా డిపాజిట్లు సేకరణ ఉంటుందన్నారు. తమ బ్యాంకు లక్ష్యం పరస్పర సహకారం అన్నారు. ప్రభుత్వాల నుండి సహాయ సహకారాలు అడిగితే కోపరేటివ్ చచ్చిపోతుందని స్పష్టం చేశారు. సాకార వ్యవస్థలను చంపేయాలని చూసిన ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాల సహాయ సహకారాలు ఉంటే వారి అభిప్రాయాలను నొప్పించాలని చూస్తుందన్నారు.

పాలకవర్గాల అసమర్థ వల్లే ఎక్కువ బ్యాంకులు మునిగిపోతున్నాయని చెప్పారు. పాలకవర్గం ఉద్యోగులు సభ్యులు కలిసి ఉంటేనే సహకార వ్యవస్థ బలోపేతంగా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు చట్టాలు తయారు చేసే సమయంలో పాలకవర్గాలతో సంప్రదించి నూతన ఆలోచనలకు మార్గం సుగమం చేస్తే బాగుంటుందన్నారు. బాపట్ల బ్రాంచ్ ను రక్షించుకునే బాధ్యత స్థానిక డిపోజిట్లుదారుల్దేనన్నారు. ప్రతి సంవత్సరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. బాపట్ల బ్రాంచ్ లో డిపాజిట్లు వచ్చిన రాకపోయినా 100 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం ఖాయమన్నారు. అత్యధిక కుటుంబాలకు రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా నిలబెడితే బ్యాంకుకు సార్థకత వస్తుందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు వారి జీవన స్థితిగతులు మెరుగుపరచాలని ఆయన ఆశించారు. ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ కోఆపరేటివ్ బ్యాంకులు ప్రజల విశ్వాసం మీద కొనసాగుతూ ఉన్నాయన్నారు. దక్షిణ భారతదేశంలోనే మన బ్యాంక్ అతిపెద్ద బ్యాంక్ గా రూపాంతరం చెందిందని కొనియాడారు. ఈ ఏడాది 12 లక్షల మందికి 39 కోట్ల రూపాయలు డివిడెండ్ ఇచ్చామన్నారు. మెడికల్ పాలసీ ద్వారా ఒక్కొక్కరికి 50,000 చెల్లిస్తామన్నారు. బ్యాంకు సభ్యులైన 478 పిల్లలకు 30 లక్షల రూపాయలకు పైగా అవార్డు అందించామన్నారు. దేశంలోనే ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ 3వ స్థానంలో ఉందన్నారు.

బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ప్రఖర్ జైన్ గారు బ్రాంచ్ ను ప్రారంబించారు.

ఈ సమావేశంలో విశిష్ట అతిథులుగా ది వాణి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మరియు ఫెడరేషన్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టీ ఏ ఎఫ్ సీ యూ బీ సభ్యులు యం. వెంకటరత్నం , ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ, హైదరాబాద్ ఛైర్మన్ పి. ఆర్. వి. పి. ఎస్. రంగరాజు , జనరల్ మేనేజర్ (రిటైర్డ్) ఆర్.బి.ఐ. శ్రీ బొడ్డుపల్లి దుర్గాప్రసాద రావు , జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ.), బాపట్ల సి. హెచ్. శ్యామ్సన్ , గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ బి. శ్రీనివాసరావు , ది ఏలూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుంటూరు ఛైర్మన్ ఏలూరు గురవయ్య , ది గుంటూరు మహిళా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్ వాణి సుజాత , ది బాపట్ల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు , ది రేపల్లె కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రెపల్లె పాలకవర్గం ఛైర్మన్ గోగినేని సుబ్బారావు , వైస్ చైర్మన్ ఎం. రాఘవరావు డైరెక్టర్లు అప్పారి జోసెఫ్ స్టాలిన్, నామన కామరాజు, గుళ్లపల్లి జనార్ధనరావు, చెరువు ఆది నారాయణ శాస్త్రి, పొట్లూరి వెంకటరమణ, కంద ప్రసాదరావు,జే.వీ. సత్యనారాయణమూర్తి, చిన్నం కోటేశ్వరావు, పాల్యం నారాయణ స్వామి, ఆచల్ల రామకృష్ణ రావు, బ్యాంక్ డిప్యూటీ సి.ఈ.ఓ. వి.వి.బి.వరలక్ష్మి , బ్రాంచ్ మేనేజర్ ఎ.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పీ జీ అర్ ఎస్ అర్జీలు అపరిష్కృతంగా ఉంచరాదు



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక)** పి జి ఆర్ ఎస్ లో గడువు తీరిన అర్జీలు అపరిస్కృతంగా ఉండరాదని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు పీజీఆర్ఎస్ డ్యాష్ బోర్డు ను పరిశీలించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. నమోదైన అర్జీలను పునరావృతం గాకుండా చూడాలని ఆయన సూచించారు. అర్జీలు పునరావృతమైతే అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని భావించాల్సి ఉంటుందన్నారు. గడువు తీరిన అర్జీలు చీరాల ఆర్డీవో పరిధిలో నాలుగు ఉండడంపై ఆరా తీశారు. 21 రెవిన్యూ దరఖాస్తుల గడువు తీరినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్వర్ణాంధ్ర-2047 కు సంబంధించిన విజన్ బాపట్ల, నూతన ఆవిష్కరణ, ప్రణాళిక రూపొందించడం కొరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే అవగాహన కార్యక్రమం, సదస్సుకు అధికారులు ఒక గంట ముందుగా హాజరు కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. రెవెన్యూ అంశాలపై నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళను లక్షాధికారి చేయాలి
## ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మణాచారి

**కొరిశపాడు/పర్చూరు అక్టోబర్7( ఆంధ్రపత్రిక)** సోమవారం పర్చూరు మండల సమైక్య కార్యాలయం నందు గ్రామసంఘ సహాయకుల సమావేశం జరిగినది ఈ సమావేశానికి పర్చూరు నియోజకవర్గం ఏరియా కోఆర్డినేటర్ ఆనంతు లక్ష్మణాచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిగ్రామంలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి లఖ్ పతి దీదీలకు ప్రతి గ్రామసంఘలో నుండి ఐదుగురిని ఏ గ్రేడ్ సంఘంవారిని ఎంపిక చేసి ఒక్కొక్క సభ్యురాలికి లక్ష నుంచి ఐదు లక్షల వరకు రుణ ఇప్పించాలని అదేవిధంగా పీఎంఎఫ్ ఎమ్ఈ పథకంద్వారా 35శాతం సబ్సిడీతో రుణాలు ఇప్పించాలని యూనిట్లు గ్రౌండింగ్ చేయించాలని తెలియజేసినారు, ఏపీఎం కొండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘం ప్రతి గ్రామ సంఘం ఏ గ్రేడ్ లో ఉండే విధంగా చూడాలని ఉన్నతి, స్త్రీనిధి, సిఐఎఫ్ రుణాలు రికవరీ 100% ఉండాలని తెలియజేసినారు, స్త్రీనిధి మేనేజర్ ఎమ్ కరుణాకర్ మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే11.75% వడ్డీ మాత్రమే ఉంటుందని స్త్రీనిధి రుణాలను జీవనోపాదుల కొరకువినియోగించు కోవాలని తెలియజేశారు. ప్రతినెల 5వ తేదీ లోపు పేటీఎం ద్వారా చెల్లింపులు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ అనంతు లక్ష్మాచారి, స్త్రీనిధి మేనేజర్ మాతే కరుణాకర్ ఏపీఎం కొండి రామకృష్ణ సీసీలు శ్రీనివాసమూర్తి ,విజయకుమార్ పర్చూరి ప్రమీల, జల్లి నరసింహారావు అకౌంటెంట్ విఓలు పాల్గొన్నారు



## నిషేధిత భూముల జాబితా నుంచి
## తొలగించిన భూముల వివరాలు ఇవ్వాలి



**బాపట్ల అక్టోబర్ 07 (ఆంధ్రపత్రిక)** నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలు పక్కాగా ఇవ్వాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ఆమె వీక్షణ సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. నిషేధిత భూముల జాబితా నుంచి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ జరిగినవి చట్టాన్ని ఉల్లంఘించిన వాటి వివరాలు స్పష్టంగా పంపాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన వివరాలను పునఃపరిశీలించాలని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ విన్ హాస్పిటల్స్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గుంటూరు అక్టోబర్ 7(ఆంధ్రపత్రిక)** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని శ్రీనివాసరావు పేట నందు పెనియల్ ప్రేయర్ మినిస్ట్రీస్ నందు హెూప్ విన్ హాస్పిటల్స్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్ పీఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెూప్ హాస్పిటల్స్ చైర్మన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఉమెన్స్ వింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ షమ సుల్తాన వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం సుమారు 170 మంది పేషెంట్లకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ సందర్భం ఏదైనా నేడు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు తప్పకుండా సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని కోరారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో హెూప్ విన్ హాస్పిటల్స్ 10 రూపాయలకే ఓపిని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పేషెంట్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా హెూప్ విన్ హాస్పిటల్స్ లో ఉన్న అన్ని రకాల వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో పొందాలని ఆమె సూచించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ లు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. పెనియల్ ప్రేయర్ మినిస్ట్రీస్ పాస్టర్ రత్నకుమారి మాట్లాడుతూ హెూప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తాన మా చర్చి నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెూప్ విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి. నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చెన్నుపల్లి గ్రామంలో
## ట్రాన్స్ ఫార్మర్ ధ్వసం



**బల్లికురవ అక్టోబర్ 7 (ఆంధ్ర పత్రిక)** బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ద్వసం చేసి అందులోని విలువైన రాగి తీగను చోరీ చేసిన ఘటన చేనుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన అంజియా అనే రైతు తన పొలానికి మీరు పెట్టేందుకు వెళ్ళాడు. ఆ సమయంలో ట్రాన్స్ ఫార్మర్ గుర్తు తెలియని దుండగులు ధ్వాసం చేశారు. అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లినట్లు పొలం రైతు తెలియజేశాడు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



బల్లికురవ అక్టోబర్ 7 (ఆంధ్ర పత్రిక)బల్లికురవ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నేడు మండల ఎంపీపీ శ్రీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు బల్లికురవ ఎంపీడీవో కుసుమ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ సమావేశ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు మండల స్థాయి అధికారులు తమ తమ అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో
## పరిశుభ్రతకు ప్రత్యేక కృషి



**గుంటూరు : అక్టోబర్ 07(ఆంధ్రపత్రిక)** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు మరియు వారి సహాయకులు రావడం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద సుందరికరణ కోసం ప్రత్యేక పూజలతో శంకుస్థాపన చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని తీసుకుని వస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రి లోపలకు గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుండటం వలన వైద్యులు, సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె లో పాల్గొన్న సంగతి ని ఆయన గుర్తు చేసారు. ఈ పరిస్థితుల్లో ఆసుపత్రికి కేవలం రోగులు, వారి సహాయకులు మాత్రమే లోపలికి ప్రవేశించాలని ఆయన సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేసేందుకు, పారిశుద్ధాన్ని మెరుగ్గా ఉండే విధం గా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఆస్పత్రి గోడలను నీళ్ల తో కడిగి పరిశుభ్రం చేసినట్లు ఆయన చెప్పారు. ఆస్పత్రిలో ఎలాంటి దుర్గంధ పూరితమైన వాతవరణం లేకుండా సుందరీకరణ ఉండే విధంగా చేస్తున్నామని ఆయన చెప్పారు. కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఆదివారం అయినా పనివారంగా తీసుకుని రెండు గంటలపాటు పనిచేసామని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పార్కింగ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్బంది పాల్గొన్నారు.















- దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై ఘనంగా జరిగిన ఐదో రోజు ఉత్సవాలు..
- చండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు...

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలోని మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన కమిటీ మీటింగ్‌లో పాల్గొన్న కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం మరియు పలు అంశాలపై చర్చించినారు.



కీ.శే లు శ్రీమతి పార్వతమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కారణంగా నెల్లూరులోని వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులని పరామర్శించి పార్వతమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బీదా మస్తాన్ రావు, కావలి మాజీ ఎఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం తదితర నాయకులు...

# రూ.290 కోట్లతో రాష్ట్ర రహదారులకు మరమ్మతులు

- తొలి దశలో 1393 రోడ్లకు 7071 కి.మీ మేర రిపేర్లు
- వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లు విడుదల
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడి
- రహదారుల నిర్వహణపై ఎస్ఆర్ఎంలో ఆర్ అండ్ బీ వర్క్‌షాప్





**అమరావతి, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధ్వంసమైన 7071 కిలోమీటర్ల రహదారులకు సంబం ధించిన 1393 రోడ్లను గుంతల రహిత రహదారులుగా మార్చేం దుకు రూ.290 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వివరించారు. 'రాష్ట్ర రహదారుల నిర్వహణ, పునరావా సం-సవాళ్లు మరియు ఉత్తమ పద్ధతులు' అన్న అంశంపై సోమవారం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సి టీలో రాష్ట్రస్థాయి వర్క్షాప్ జరి గింది. రోడ్లు భవనాల శాఖ, ఏపీ ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రీసె ర్చ్ ఇనిస్టిట్యూట్లు సంయుక్తంగా ఈ వర్క్ షాప్‌ను నిర్వహించాయి. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్ షాప్‌నకు మంత్రి జనార్ధన్‌రెడ్డి దృశ్యమా ధ్యమ పద్ధతి (ఆన్లైన్)లో హాజరై వీడియో సందేశాన్ని అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రహదారులను గుంతలు రహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామనీ, ఈ విషయంలో ప్రభుత్వానికి ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజినీర్లు టెక్నాలజీ పరంగా సంపూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావడం, ఎంవోయూ కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ, గడచిన కొన్నేళ్లుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన స్థితికి చేరాయనీ, వీటి నిర్వహణ, పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అస్సాం, గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యయనం చేయడం జరిగిందన్నారు. సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగు చేసేందుకు ప్రణాళికలు సిద్ధదం చేశామన్నారు. ఏడాదికి 9 వేల కిలోమీటర్ల మేరకు బాగు చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరమైన పరిశోధనకు సహకారం అందిస్తోన్న ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజినీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సీఎస్ ఐఆర్- సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిడా రోడ్ల నాణ్యతలకు సంబంధించిన పరిశోధనల గురించి వివరించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, ఆర్ అండ్ బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నయిముల్లా ప్రభృతులు ప్రసంగించారు. రాష్ట్రంలో రోడ్ల సమగ్ర అభివృద్ధి, నిర్వహణకు అవసరమైన పలు నిర్ణయాలను ఈ వర్క్షాప్లో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, వర్క్షాప్ కన్వీనర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, బిల్డర్స్ అసోసియేషన్ ఏపీ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, వీ వెంకటేశ్వరరావు ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజినీర్లు డాక్టర్ రవితేజ, డాక్టర్ ప్రణవ్, డాక్టర్ భరత్ పాటు ఆర్ అండ్ బీ ఇంజినీర్లు పలువురు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహనసేవలో నృత్యం చేస్తున్న కళా బృందాలు..

# తిరుమల శ్రీవారికి చెన్నై గొడుగులు



తిరుమల, అక్టోబరు 7 (ఆంధ్రపత్రిక): శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి తొమ్మిది గొడుగులు, రెండు పెరుమాళ్ నామాలను ఊరేగింపుగా సోమవారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ ఆర్.ఆర్.గోపాల్‌జి ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం ముందు ఈ గొడుగులను టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లారు. గరుడసేవలో ఈ గొడుగులను అలంకరించనున్నారు. చెన్నైకి చెందిన తిరుపతి అంబ్రాలా చారిటిస్ ట్రస్టీ వరదరాజులు 11 గొడుగులను టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు శ్రీవారి ఆలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com